విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 17 నవంబరు 2024 8 పేజీలు

విద్యుత్ భారం మోపొద్దు

19న ధర్నాచౌక్‌లో నిరసన : సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజలపై విద్యుత్‌భారం మోపవద్దని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. హనుమాన్‌పేట దాసరిభవన్‌లో శనివారం వామపక్ష పార్టీల పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలపై ఇటీవల వేసిన రూ. 6,072 కోట్ల ట్రూ అప్ భారం ఇంకా అమలులోకి రాకముందే అంతకు రెట్టింపు భారాన్ని అదనంగా ప్రజలపై మోపటం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందని, ప్రజలను మోసగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, సర్దుబాటు చార్జీల బాదుడును అపాలన్నారు. మొత్తం రూ.17 వేల కోట్ల భారం ప్రజల పై మోపేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఈ భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ 2022-23 వాడుకున్న విద్యుత్‌ను ఆనాటి ఇంధనపు చార్జీలు నేడు వేసి ప్రజలకు కూటమి ప్రభుత్వం కరెంట్ షాక్ మిగతా 2 లో ...

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు

జయప్రదం చేయండి

ఏఎన్‌యూలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-మంగళగిరి : ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు జరుగుతున్న తరుణంలో శనివారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయి కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి బి.యశ్వంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమికొట్టాలనే లక్ష్యంతో స్వాతంత్ర మిగతా 2 లో ...

సక్రమంగా వ్యాక్సినేషన్

డీఎంఅండ్‌హెచ్ఓ సుహాసిని

విశాలాంధ్ర-కంచికచర్ల : వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత పిహెచ్‌సి అధికారులదేనని ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం.సుహాసిని తెలిపారు. కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంచికచర్ల 1 సచివాలయం వద్ద నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంను డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుహాసిని పరిశీలించారు. చిన్న పిల్లలు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాల్సిన జాబితా, స్టాక్ రిజిస్టర్, మరియు ఆషా యాప్‌లను కూడా మిగతా 2 లో ...

నగర జనాభాకు అనుగుణంగా

కార్మికుల సంఖ్యను పెంచాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర జనాభా పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంపుదల చేసి నగర పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. గుంటూరు నగరంలోని మలేరియా మచ్చుర్ పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికులతో కోట మాల్యాద్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కర్లపై పనిభారాన్ని తగ్గించాలని, అనేక సంవత్సరాలుగా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న వారిని ఆప్కాస్‌లో రెగ్యులర్ వర్కర్లుగా కొనసాగించాలన్నారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. గుంటూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఆప్కాస్ వర్కర్లకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని, వర్కర్స్ కుటుంబాలను వడ్డీ వ్యాపారుల నుంచి ఆదుకోవాలని మిగతా 2 లో ...

కార్తీక మాసంలో

విషాదం..

నదిలో పుణ్యస్నానాలకు వెళ్లిన భార్య మృతి..భర్త గల్లంతు

విశాలాంధ్ర-రెంటచింతల : పవిత్ర కృష్ణా నదిలో కార్తీక స్నానమాచరించడానికి వెళ్లిన దంపతులు నదీ ప్రవాహంలో కొట్టుకుపోయిన విషాద ఘటనలో భార్య మృతి చెంది, భర్త గల్లంతైన దుర్ఘటన శనివారం తెల్లవారుజామున మండల పరిధిలోని శైవక్షేత్రం సత్రశాలలో చోటుచేసుకుంది. పవిత్ర కార్తీక మాసంలో పుణ్యస్నానాలు ఆచరించడానికి భక్తులు సమీప నదులకు వెళుతున్న క్రమంలో రెంటచింతల లోని బొడ్డపాటి వారి వీధిలో నివాసం ఉంటున్న నీలా సత్యనారాయణ (62) తన భార్య పద్మావతి (55) తో కలిసి మల్లికార్జున స్వామిని దర్శించేందుకు శనివారం తెల్లవారుజామున మోటార్ వాహనం పై ప్రాచీన శైవక్షేత్రం సత్రశాలకు పయనమై పవిత్ర కృష్ణా నదిలో కార్తీక స్నానం చేసేందుకు మిగతా 2 లో ...

కోలాహలంగా

బాలోత్సవ్-2024

2

ఆంగ్లభాషపై పట్టు సాధించేలా బోధించాలి

కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : విద్యార్థులందరూ సులభతరంగా ఆంగ్లభాషపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత ఉందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ పేర్కొన్నారు. మచిలీపట్నంలోని కృష్ణ విశ్వవిద్యాలయంలో డా. బిఆర్ అంబేద్కర్ అకాడమీ బ్లాక్‌లోని ఆడిటోరియంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 400మంది ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో పిల్లలు ఎదగాలంటే ఆంగ్లభాష ఎంతో కీలకమని, నైపుణ్యాలు ఉన్న కమ్యూనికేషన్ లేకపోవడంతో చాలా అవకాశాలు కోల్పోతున్నారని, నైపుణ్యం లేకపోయినా ఆంగ్లభాషలో మిగతా 2 లో ...

వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు వెంకటేశ్వరరావు మృతి

వివరాలు 3 లో ...

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ భారం మోపొద్దు

ఇస్తుందన్నారు. ప్రభుత్వ ఆధీనంలోని విద్యుత్ ప్లాంట్ జెన్కో నుండి విద్యుత్ ఇస్తే తక్కువ ధరకు, నాణ్యమైన కరెంట్ అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధిక ధరలకు మార్కెట్ లో విద్యుత్ కొనుగోలు చేస్తుందన్నారు. దాని వలన ప్రజల పై భారం పడుతుందన్నారు. ఈ భారలను ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని చెప్పారు. అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో పాటు అన్ని రకాల పన్నులు పెరిగియన్నారు. దీంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యుత్ సర్దుబాటు చార్జీలు ఉపసంహరించుకోవాలి, రానున్న విద్యుత్ భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) నాయకులు కె.పోలారి, ఎస్‌యుసీఐ నాయకుల సుధీర్, ఎంసీపీఐ(యూ) నాయకులు సలీం ,మాట్లాడారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, సీపీఎం నాయకులు బోయ సత్తిబాబు, తుపాకుల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభ జయప్రదం చేయండి

సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టులు, ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసే పద్ధతులలో జాతీయ నూతన విద్యా విధానం తీసుకువచ్చిందని, దీని వల్ల ఇప్పటికే రాష్ట్రంలో చాలా విద్యాసంస్థలు మూతబడటం కూడా జరిగిందని అన్నారు. తక్షణమే జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం వల్ల చాలామంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అధ్యక్షులు నాశరయ్య మాట్లాడుతూ ఉన్నత చదువులకు శాపంగా మారిన జీఓ 77ను రద్దు చేయాలన్నారు. వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తున్న జీఓ 107, 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకొని జీఓ 107, 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలలో విద్యారంగ సమస్యలపైన చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ మహాసభలకు విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విద్యార్థుల్లోకానికి పిలుపునిచ్చారు. విద్యారంగంలో ఉన్న సమస్యలపై విజయనగరంలో జరుగుతున్న మహాసభలలో సుదీర్ఘంగా నాలుగు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు రాజీవ్, అవినాష్, సూర్య అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా వ్యాక్సినేషన్

పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలకు బీసీజీ పోలియో వంటి వ్యాక్సిన్లను సక్రమంగా అమలు జరిగేలా చూడాలని,వైద్యులు పూర్తి వేళలు అందుబాటులో ఉండాలని కోరారు. వైద్యాధికారులు, సిబ్బంది రోగులపై శ్రద్ధ వహించాలన్నారు. తదుపరి మండల పరిషత్ కార్యా లయ ఆవరణలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి మెనూ పరిశీలించారు. ఆహార పదార్థాలు స్వయంగా తిని రుచి చూశారు. తగినంత ఐఎఫ్ఎ సిరప్‌లు అందుబాటులో ఉన్నాయని, అయోడైజ్డ్ ఉప్పును మాత్రమే ఉపయోగించాలని ఆదేశించారు. ఎస్ ఏ ఎం, ఎం ఏ ఎం పిల్లలు, వారి రిజిస్టర్లను కూడా పరిశీలించారు. ఆహార పదార్థాలు పరిశుభ్రంగా నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. డిఎంఅండ్‌హెచ్ఓ వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన, సూపర్వైజర్ జీవీ రాఘవేంద్రరావు, హెల్త్ విజిటర్ సారేలమ్మ, హెల్త్ అసిస్టెంట్ కె. విష్ణు వర్ధన్ రావు, పీహెచ్ఎస్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి

విజ్ఞప్తి చేశారు. పీఎఫ్, ఈఎస్ఐలలో తప్పులు ఉండటం వల్ల కార్మికులకు నష్టం కలుగుతుందని, వాటిని వెంటనే సరి చేయించి కార్మికులకు మేలు చేయాలన్నారు. ఇటీవల కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇతర అధికారులకు ఆయా సమస్యలపై యూనియన్ నాయకులు వినతిపత్రం ఇచ్చారని, అందుకు స్పందించిన వారు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. దానిలో భాగంగా నేడు గుంటూరు నగరంలోని అన్ని శానిటరీ డివిజన్లలో పీఎఫ్, ఈఎస్ఐకు సంబంధించి వార్డుల వారీగా సరిచేయడానికి అధికారులు పరిశీలిస్తున్నారని, శనివారం 18వ డివిజన్‌కు సంబంధించి శారదాకాలనీ 153 సచివాలయంలో పరిశీలన జరిగిందని చెప్పారు. పనిఒత్తిడి తగ్గించుటకు కార్మికులను పెంచాలని అన్నారు. అధికారులు సరైన చర్యలు తీసుకొని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు.

బాలల హక్కుల పరిరక్షణలో యువత పాత్ర కీలకం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బాలల హక్కుల పరిరక్షణలో యువత కీలక పాత్ర వహించాలని మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.సౌజన్య సూచించారు.బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా 3 రోజు శనివారం ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్,మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ, సంయుక్త ఫౌండేషన్,ప్రభుత్వ శాఖలు స్వచ్ఛంద సంస్థల కలయికలో ఆంధ్ర లయోలా కళాశాలలో బాలల హక్కుల పరిరక్షణలో యువత పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ యువత బాలల హక్కుల పట్ల బాలల చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని ఆపదలో ఉన్న బాలలను రక్షించడంలో యువత స్పందించాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ కౌన్సిలర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన కలిగించారు.తెలిసో తెలియకో తప్పులు చేస్తూ జీవితాన్నే కోల్పోతున్నారని, తల్లిదండ్రులు సమాజంలో పెద్దలు ప్రతి ఒక్కరూ బాలలను గమనిస్తూ ఉండాలని తెలిపారు.కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన ఫోరమ్ ఫర్ చైల్డ్ జిల్లా కోఆర్డినేటర్ అరవ రమేష్ మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని బాల కార్మికులు లేని బాలలపై హింస లేని సమాజాన్నిఅందరి సహకారంతో నిర్మించవచ్చని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత, దీనికి యువత ప్రత్యేకంగా బాధ్యతలు తీసుకోవాలని తెలిపారు. బాలలపై లైంగిక వేధింపులు శారీరక వేధింపులు ఉండకూడదని బాలలు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త వహిస్తూ ఏదైనా ఇబ్బందులు కలిగితే వెంటనే పెద్దలకు, తల్లిదండ్రులకు గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గాని తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ మానవ అక్రమ రవాణా(ఎహెచ్‌టియు) విభాగపు సబ్ ఇన్స్పెక్టర్ కె.వి సుబ్బారావు,బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రెటరీ కోటే.ప్రకాష్ కుమార్,కృపా ఫౌండేషన్ డైరెక్టర్స్ రవీంద్ర,లయోలా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు అధిపతులు డాక్టర్ పి సురేష్,డాక్టర్ కే శేఖర్,ఆర్ జాన్,తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో విషాదం..

ఉపక్రమించారు. భార్య స్నానమాచరిస్తూ నీటిలోకి జారిపోయింది. ప్రవాహంలో భార్య కొట్టుకుపోవడం గమనించిన భర్త సత్యనారాయణ ఈదుకుంటూ ఆమెను కాపాడబోయి నదీ ప్రవాహ ఉధృతిలో గల్లంతయ్యారు. ఇది గమనించిన తోటి భక్తులు జాలర్ల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టగా పద్మావతి మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు గాలింపు చర్యల్లో భర్త సత్యనారాయణ ఆచూకీ లభ్యం కాలేదు. దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమార్తెలిద్దరూ వివాహితులు కాగా కుమారుడు హైదరాబాదులో బీటెక్ పట్టభద్రుడై టాటా కన్సల్టింగ్ సర్వీసెస్‌లో ఉద్యోగి. ప్రమాద ఘటనపై ఆర్యవైశ్య సంఘ నేతలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చారు.

ఆంగ్లభాషపై పట్టు సాధించేలా బోధించాలి

పట్టు సాధిస్తే మంచి ప్లేస్‌మెంట్స్ లభిస్తాయన్నారు. ఆంగ్లంలోరాయడమే పటిష్టమైన కమ్యూనికేషన్ అవుతుందని అన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదివాలనని ఆంగ్లభాష మినహా అన్నింటిలో మంచిమార్కులు వచ్చినా ఆంగ్లభాషలో మాత్రం 83 శాతం మార్కులు వచ్చేవని, క్రియారూపాలు ఎలావాడాలో మొదట్లో తెలియదన్నారు. ఐఏఎస్ కావాలని కలలు కనేవాడినని, ఇందుకోసం ఆంగ్లభాషపై పట్టు సాధించడానికి ఇంటర్లో 4 నెలలు చాలా కష్టపడ్డానని, ఐఏఎస్ ఇంటర్వ్యూలో కొద్దిగా తక్కువ మార్కులు వచ్చినా ఆంగ్లభాషలో రైటింగ్ స్కోరు 9వ స్థానంలో ఉండడంతో 36వ ర్యాంకులో నిలిచానన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేరీతిలో ఆంగ్లభాష లో వ్యాకరణం బోధించాలని, కృత్రిమ మేధస్సుఉన్న వ్రాతలో నైపుణ్యం ప్రాధాన్యత తగ్గదని స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎంతో విలువైన 3గంటల సమయాన్ని ఉపాధ్యాయుల కోసం కేటాయించారని, విద్యార్థులకు చిన్నతనం నుంచే ఆంగ్లభాష బాగా నేర్పిస్తే విశ్వవిద్యార్థి అవుతారని తెలిపారు. అనంతరం కృష్ణా విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్, డిఈఓలు కలిసి కలెక్టర్‌ని శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బసవేశ్వరరావు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్. ఉష, జిల్లా విద్యాధికారి రామారావు, ఇంజనీరు బసవేశ్వర బాబు, ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోలాహలంగా బాలోత్సవ్-2024

విశాలాంధ్ర-పెదకాకాని : ప్రపంచ తెలుగు బాలల పండుగ 'వీవీఐటీ బాలోత్సవ్-2024' వేడుకలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో చిన్నారుల కేరింతలతో రెండవ రోజు కోలాహలంగా సాగాయి. రెండవ రోజు పెద్ద మొత్తంలో సందర్శకులు హాజరుకావడంతో బాలోత్సవ్ ప్రాంగణం సందడిగా మారింది. 230 పాఠశాలల నుంచి 2500 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. రెండవ రోజు పోటీలలో భాగంగా జానపద నృత్యాలు, నాటికలు, సంగీతం తదితర అంశాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 250 జానపద నృత్యాలు వేదికల వద్ద సందడిగా సాగాయి. బాలబాలికలచే ప్రదర్శించిన 31 నాటికలు చిన్నారులకు సమాజం పట్ల ఉన్న దృక్పథాన్ని సామాజిక అవగాహనను వెలికితీసే విధంగా సాగాయి. సమాజానికి హితవుపలికే విధంగా విద్యార్థుల ప్రదర్శించిన నాటికలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. కథ, కవిత, లేఖా రచనలు వారిలోని సృజనాత్మకతను వెలికితీసాయి. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు అనుభవాలు మార్పిడి కొత్తదనం నేర్పించటానికి ఉపయోగపడేలా న్యాయనిర్ణేతలు ప్రత్యేక బోధనలు చేసారు. వాద్య సంగీతంలోని రాగప్రధానం, తాళ ప్రధానం, ఆహుతులను ఆకట్టుకున్నాయి. బాలోత్సవ్ రెండవ రోజున మూర్ఖులైన రాజకుమారులకు లోకజ్ఞానం నేర్పడానికి విష్ణుశర్మ అనే మేధావి చెప్పిన కథాసమూహారము పంచతంత్రం తెలుగు అనువాద గ్రంథం వీవీఐటీ 32వ ప్రచురణ వీవీఐటీ ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్‌తో పాటుగా కొత్తగూడెం బాలోత్సవ్ సృష్టికర్త డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు, బాలోత్సవ్ పోటీల విజేతలు ఆవిష్కరించారు.

అన్నమయ్య భక్తితత్వాన్ని చాటిన నృత్య రూపకం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ కనకదుర్గ నృత్య మందిర్ నాట్య కళా తపస్వి యల్లాజోశ్యుల రామకృష్ణను స్మరించుకుంటూ ఘంటసాల సంగీత నృత్య కళాశాలలోని కళావేదికపై నిర్వహిస్తున్న నృత్యోత్సవాలలో రెండవ రోజు శనివారం సాయంత్రం ప్రదర్శితమైన అన్నమయ్య కృష్ణ తత్వం నృత్య రూపకం అన్నమయ్య భక్తిని తెలిపింది. నృత్య మందిర్ వ్యవస్థాపకురాలు నాట్యాచారిణి యల్లాజోశ్యుల అనురాధ నృత్య దర్శకత్వంలో శిష్య బృందం అన్నమయ్యగా మోహన్, రిషిత, సహస్ర, భూమిక, తన్మయి, భావన, హాఫీష తదితర 40 మంది వారి వారి పాత్రలలో రసవత్తరంగా పోషిస్తూ చక్కగా అభినయిస్తూ లయాత్మకంగా నర్తించారు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ: బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా నవజీవన్ బాల భవన్ అధ్వర్యంలో విజయవాడ పూర్ణానందంపేటలోని కొత్తసుబ్బారావు నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు "మాదక ద్రవ్యాలు - ఆరోగ్యంపై ప్రభావం" అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ కార్యక్రమ నిర్వాహకులు జాకబ్‌రాజు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు టి రామకృష్ణ రాజు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను వారు అభినందించారు. మొదటి బహుమతి విజేత వి కావ్య ప్రియ, రెండోవ బహుమతి విజేత కె సీజల్ గోల్డీన్, మూడోవ బహుమతి విజేత జి చైతన్ అయ్యప్ప కుమార్‌కు బహుమతులు అందజేశారు. కొత్త సుబ్బారావు నగరపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగమ్మ, జి చిన్నమ్మ, జి రాజ్యలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే విజయవాడ న్యూ రాజరాజేశ్వరి పేటలోని కేర్ అండ్ షేర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు "బాలలపై సోషల్ మీడియా ప్రభావం" అనే అంశంపై చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి విజేత తారక్ శశాంక్, రెండోవ బహుమతి రోషిని, మూడోవ బహుమతి మానస, గెలుపొందారు. కేర్ అండ్ షేర్ నగరపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూతమ్మ, పాల్గొన్నారు.

రామ్మూర్తి నాయుడు మృతికి సంతాపం

విశాలాంధ్ర-అవనిగడ్డ : చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి దిగ్భ్రాంతి కలిగించిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడైన రామ్మూర్తి నాయుడు చిన్న వయస్సులోనే రాజకీయ రంగ ప్రవేశం చేసి పార్టీ నేతగా, ఎమ్మెల్యేగా తనదైన ముద్ర వేశారన్నారు. నిస్వార్థంగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలుగుదేశంలో కీలక నేతగా పార్టీని ప్రజలకు చేరువ చేసేందుకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు : సీఐ

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరిధిలో ఎక్కడ మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తే కఠనచర్యలు తీసుకుంటమాని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సి.ఐ వెంకటరమణ హెచ్చరించారు. శనివారం స్థానిక గుడివాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ మద్యం షాపుల విషయంలో ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగానే అన్ని షాపులు ఏర్పాటు చేశారన్నారు. బెల్టు షాపుల విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రీయ బాలల స్వస్థ స్క్రీనింగ్

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిమిత్తం స్క్రీనింగ్ జరిపినట్లు వెంట్రప్రగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సందీప్, డాక్టర్ దివ్య కృష్ణ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ఎంపీటీసీ పద్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటి ఉద్యమకారుల త్యాగాలే నేటి యువతకు స్ఫూర్తి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఆనాటి గ్రంధాలయ ఉద్యమకారుల త్యాగాలే నేటి యువతరం స్ఫూర్తి గా తీసుకోవాలని కె.సి.పి. జి.ఎం. వి వి.పున్నారావు అన్నారు.శనివారం అగినపర్రు గ్రంధాలయం లో గ్రంధాలయ ఉద్యమకారులైన పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య గాడిచర్ల హరి సర్వోత్తమ రావు పాతూరి నాగభూషణం డా,,ఎస్.ఆర్.రంగనాద్ ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ అభినందనీయం

విశాలాంధ్ర-గుడివాడ : ఎస్సీ వర్గీకరణ అమలకు సీఎం చంద్రబాబు ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ అన్నారు. శనివారం స్థానిక గుడ్ మెన్ పేటలోని బాబు జగజీవనరామ్ విగ్రహనికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంపటి సైమన్, నాయకులు తాళ్లూరి ప్రశాంత్, గంధం సైమన్‌బాబు, అత్తాటి సాల్మన్, పసలాది శేఖర్, అద్దంకి మాణిక్యాలరావు కొడాలి బాలు, పాల్గొన్నారు.

సినీనటుడు పోసానిపై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర -అవనిగడ్డ : టీటీడీ చైర్మన్, టీవి5 చైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత, నటుడు పోసాని కృష్ణమురళిపై శనివారం టీవీ5 రిపోర్టర్ సుబ్బారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కార్యాలయంలో సీఐ యువ కుమార్ సమక్షంలో ఎస్ఐ శ్రీనివాసరావుకు ఫిర్యాదు అందచేశారు. పోసాని వ్యాఖ్యలు హిందువులను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

చిరు సంచులను సందర్శన

విశాలాంధ్ర-ఘంటసాల: స్థానిక ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వారు సార్వ సాగు వరిలో భాగంగా చిరు సంచులు ప్రదర్శనకు ఆర్ జి ఎల్ 7034 ఆర్ జి ఎల్ 7039 రకాలను కెవికె పరిధి లో వున్న రైతులకు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా కృష్ణా డెల్టాలో ప్రాముఖ్యంగా సాగు చేస్తున్న వరి రకాలు... ఎం టి యు 1061, 1318, 1262 ఇంకా చాలా రకాల రూపకర్త డా. పి. వి. సత్య నారాయణ, పరిశోధన సంచాలకులు కొడాలి గ్రామం శివారు లోని ఎం. కోటేశ్వరరావు క్షేత్రం వున్న చిరు సంచులు రకాలు ఆర్ జి ఎల్ 7034, 7039 సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ జి ఎల్ 7039, ఆర జి ఎల్ 7034 రకాల గింజలు నాణ్యంగా, నాము పిలకు తక్కువగా ఉండటమే కాకుం డా దోమపోటు, అగ్గి తెగులు, ఎందు తెగులు తట్టుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా డైరెక్టర్ శ్రీ. కె. పార్థసారథి, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డా. డి.సుధా రాణి, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. బి. నవీన్లతో పాటు శాస్త్రవేత్తలు డా. వి.మంజువాణి, డా. పద్మవతి, డా. ఎం. వెంకటలక్ష్మి, శ్రీ. యశ్వంత్ కుమార్, కేవీకె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు వెంకటేశ్వరరావు మృతి

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దూరు వెంకటేశ్వరరావు(ఎర్రబ్బాయి) శుక్రవారం మృతి చెందారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు, ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఈ నెల 15వ తేది మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు చెవుటూరు గ్రామానికి వెళ్లి వెంకటేశ్వరరావు మీతదేహాన్ని సందర్శించి, పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి సంతాపాన్ని తెలిపారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక ఉద్యమాలకు చెవుటూరు గ్రామం పేరుగాంచిందని, అమరజీవి దూరు వెంకటేశ్వరరావు చురుకైన పాత్ర నిర్వహించారని చెప్పారు. వెంకటేశ్వరరావు భార్య దూరు యేసమ్మ, భర్త అనారోగ్యంతో ఉన్నా కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకురాలుగా ఇప్పటికీ ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నారని తెలిపాఉ. చెవుటూరులో జరుగుతున్న అసైన్డు భూముల పోరాటంలో చురుకైన నాయకురాలుగా పని చేస్తుందని గుర్తు చేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ భూ పోరాట నాయకులు లింగాల చింతయ్య, దూరు బాబు, గరికపాటి యేసుబాబు, దూరు మరియమ్మ, సంకటి కోటమ్మ, తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, సీపీఐ జి.కొండూరు మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాసరెడ్డి వెంకటేశ్వరరావు మృతికి తమ సంతాపాన్ని తెలిపారు.

రోడ్ల మరమ్మతులకు రూ.5.17 కోట్లు : మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గంలో ఆర్.అండ్.బీ రోడ్ల మరమ్మతులకు మరో రూ.5 కోట్ల 17 లక్షల 15 వేలు మంజూరైనట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం అవనిగడ్డలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రధాన రహదారులను గుంతల రహితంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గానికి రెండో విడత నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఆర్.అండ్.బీ శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఘంటసాల మండలం ఘంటసాల నుంచి మల్లాయిచిట్టూరు రోడ్డు మరమ్మత్తులకు రూ.కోటి మంజూరు అయినట్లు తెలిపారు. ఘంటసాల మండలం చిట్టూర్పు నుంచి చల్లపల్లి వరకూ రోడ్డు మరమ్మత్తులకు రూ.40 లక్షలు, నాగాయలంక నుంచి టీ.కొత్తపాలెం వరకూ రోడ్డు మరమ్మత్తులకు రూ.40 లక్షలు, ఘంటసాలపాలెం నుంచి కొడాలి రోడ్డు మరమ్మత్తులకు రూ.30 లక్షలు, కొడాలి నుంచి తెలుగురావుపాలెం వరకూ రోడ్డు మరమ్మత్తులకు రూ.30 లక్షలు, నాగాయలంక మండలం ఏటిమొగ నుంచి గుల్లలమోద రోడ్డు మరమ్మత్తులకు రూ.40 లక్షలు, దిండి నుంచి సొర్లగొంది వరకూ రోడ్డు మరమ్మత్తులకు రూ.15 లక్షలు, మోపిదేవి మండలం వెంకటాపురం నుంచి జాతీయ రహదారి వరకూ రోడ్డు మరమ్మత్తులకు రూ.20 లక్షలు, కోడూరు మండలం హంసలదీవి రోడ్డు మరమ్మత్తులకు రూ.40 లక్షలు, నాగాయలంక నుంచి సొర్లగొంది రోడ్డు మరమ్మత్తులకు రూ.40 లక్షలు, కోడూరు మండలం విశ్వనాధపల్లి నుంచి నారేపాలెం వరకు రోడ్డు మరమ్మతులకు రూ.40 లక్షలు, మోపిదేవి మండలం కోసూరువారిపాలెం రోడ్డు మరమ్మతులకు రూ.30 లక్షలు, ఘంటసాల మండలం శ్రీకాకుళం రోడ్డు మరమ్మతులకు రూ.30 లక్షలు మంజూరు అయినట్లు వివరించారు. దీంతోపాటు పలు రహదారుల్లో జంగిల్ క్లియరెన్సుకు రూ.12 లక్షల 15 వేలు మంజూరు అయినట్లు వివరించారు.

శ్రీకాకుళం రాష్ట్రీయ బాల స్వస్థయ కార్యక్రమం

విశాలాంధ్ర-ఘంటసాల : మండల పరిధిలోని శ్రీకాకుళం ప్రభుత్వ వైద్యాశాల డాక్టర్స్ హనుమంతరావు అనిత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు , హెల్త్ ఎడ్యుకేటర్ వాణి శ్రీ ఏఎన్ఎం పద్మ సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్ జనసేన గ్రామ అధ్యక్షులు కొండవీటి పవన్ (నాని) టీడీపీ గ్రామ అధ్యక్షులు దాశం రామకృష్ణ పాల్గొన్నారు.

పిల్లలకు మెరుగైన వైద్యానికి చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: పాఠశాలలలో చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని కౌతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శ్రావ్య తెలిపారు. మండలంలోని కూరాడ బాలాజీ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఆంధ్రప్రదేశ్ పాఠశాల ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావ్య ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ ముందుగా పాఠశాలల్లోని పిల్లల ఎత్తు, బరువు తెలుసుకుంటున్నామని తెలిపారు. అనారోగ్యంగా ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన వైద్యం అందించడానికి సమీప వైద్యశాలకు తరలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్. ఎన్ సైదా బీ, కూరాడ ఎఎన్ఎం ఉషారాణి, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు కళ్యానపు నవాబు, బాసా రాంబాబు, సాయన శ్రీహరి, పాల్గొన్నారు.

విన్నకోట ఫిషరీస్ సొసైటీ ఏక్రగీవం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని విన్నకోట గ్రామ ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘ పాలకవర్గ సభ్యుల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల నిర్వహణ అధికారి మరియు కృష్ణాజిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారిణి బత్తిన ప్రతిభ తెలిపారు. ఈ సహకార సంఘం మొదటిగా 31 మంది సభ్యులతో ఏర్పడగా అందులో 11 చనిపోయినారు. మిగిలిన 20 మంది సభ్యులతో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ గ్రామ పరిస్థితుల దృష్ట్యా ఎన్నికల అధికారులు పోలీస్ భద్రతను కోరగా స్థానిక గుడ్లవల్లేరు పోలీసులు, ప్రత్యేక పోలీస్ బృందాల భద్రత నడుమ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారిణి ప్రతిభ ఎన్నికైన వారు వివరాలను తెలుపుతూ సొసైటీ ప్రెసిడెంట్ గా ముత్యాల గోవిందరాజు, వైస్ ప్రెసిడెంట్ గా తోట పానకాలరావు, సెక్రటరీ గా వారా పోతురాజు, డైరెక్టర్లుగా సాలి కన్నయ్య, వారా నమ్మయ్య, గంజి రాఘవులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

దస్తావేజు పోయినది

కొర్రపాటి సీతాదేవి
W/o. కొర్రపాటి రఘునాధ్‌బాబు
సూర్యారావుపేట, విజయవాడ,
ఎన్.టి.ఆర్.జిల్లా వారి విక్రయ దస్తావేజు నెంబరు 1173/2000 మరియు కొన్ని కాగితములు ఒక కవరు నందు పెట్టుకొని మా ఇంటి నుండి గాంధీనగర్ జిరాక్సు నిమిత్తము బండిపై వెళ్ళుచుండగా మార్గ మధ్యంలో కవరు ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయ ప్రార్థన.

సెల్: 9740982801

HINDUJA HOUSING FINANCE

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
రీజనల్ ఆఫీసు: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఏ, ప్లాట్ నెం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్‌రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ-520008

అనుబంధం-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారుడు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని కోరుతూ రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు కంపెనీ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత(ల)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద వారికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోవడమైనది. సెక్యూర్డు అసెట్స్ విమోచానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) క్రింద రుణగ్రహీత శ్రద్ధను ఆహ్వానిస్తున్నారు. ప్రధానంగా రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ వారికి దిగువ పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల)/ హామీదారు(ల) పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	1) శ్రీ కొమ్మెర వీరబ్రహ్మం తండ్రి కొమ్మెర కోటేశ్వరరావు ...రుణగ్రహీత. 2) శ్రీమతి కొమ్మెర రేణుక భర్త కొమ్మెర వీరబ్రహ్మం ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఇ.నెం.3-172, విజయనగరం కాలనీ, మార్టూరు (గ్రా) & (మం), బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523301 LAN NO. AP-ONG-ONGL-A000000159.	27-07-2024 రూ.9,24,324/- (రూపాయలు తొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల ఇరవై నాలుగు మాత్రమే)	12-11-2024
	సెక్యూర్డు అసెట్ (స్థిరాస్తి వివరణ): బాపట్ల జిల్లా, బాపట్ల ఆర్‌డి, మార్టూరుఎస్.డి, మార్టూరు మండలం, మార్టూరు గ్రామం మరియు పంచాయతీ, మార్టూరు గ్రామం, సర్వే నెం.758/1యు, డోర్ నెం: 3-172, ఆస్తి సరిహద్దు: తూర్పు: కొమ్మెర పెద్దఅంజనేయులు, పడమర: సిమెంట్ బజార్, ఉత్తరం :కొమ్మెర హనుమంత రావు ఇల్లు, దక్షిణం: సిమెంట్ బజార్.ఈ సరిహద్దులలో 363 చ.గ.లు లేదా 303.468 చదరపు మీటర్ల స్థలం, ఆర్‌సిసి బిల్డింగ్ నిర్మాణంలో ఉంది. రిజిష్టర్డు సెటిల్మెంట్ డీడ్ నెం.2926/2023, తేదీ:19/06/2023, ఎస్ఆర్‌ఓ మార్టూరు.		
2	1) శ్రీ నాగమల్లేశ్వరరావు బొమ్మ, ...రుణగ్రహీత. 2) శ్రీమతి మహాలక్ష్మి బొమ్మ, భర్త నాగమల్లేశ్వరరావు, ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: డోర్ నెం: 12-287, రామనగరం, చల్లపల్లి, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521126 LAN NO. AP/VWD/BENZ/A000000680.	11-07-2024 రూ.5,30,372/- (రూపాయలు ఐదు లక్షల ముప్పై వేల మరియు మూడు వందల డెబ్బై రెండు మాత్రమే)	14-11-2024
	సెక్యూర్డు అసెట్ (స్థిరాస్తి వివరణ): ఆర్ఎస్ నెం.383, డోర్‌నెం.7-83, అసెస్ట్‌నెం. 983, పెదనగల్లు గ్రామ పంచాయితీ ఏరియా, పెదనగల్లు గ్రామం, మొవ్వ మండలం ఎస్ఆర్ఓ మొవ్వ, కృష్ణా జిల్లా, అన్ని ఈస్‌మెంట్ హక్కులతో పాటుగా 193.6చ.గ.లు లేదా 162.624చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న ఆర్‌సిసి బిల్డింగ్ మరియు స్థలం మొత్తం. సరిహద్దులు: తూర్పు: పంచాయితీ బజార్-41.6 అ.లు, పడమర: బొమ్మ నాగి రెడ్డికి చెందిన సైటు-41.6అ.లు, ఉత్తరం: పేరం వెంకటేశ్వరరావుకు చెందిన సైటు-42 అ.లు, దక్షిణం: పోసిన పెద్దిరాజులుకు చెందిన సైటు-42 అ.లు. రిజిష్టర్డు సెటిల్మెంట్ డీడ్ నెం.815/2021 తేదీ.16.04.2021 ఎస్ఆర్ఓ మొవ్వ,		

ప్రదేశం: విజయవాడ, తేది: 17-11-2024 సం/- (అధీకృత అధికారి), హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో సరిపడ పారిశుధ్య కార్మికులు లేక మున్సిపల్ కార్మికులపై పని భారం పెరిగిపోందని, పెరిగిన పని భారానికి అనుగుణంగా కార్మికులను పెంచాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా డిమాండ్ చేశారు. స్థానిక 38వ డివిజన్ శానిటేషన్ కార్యాలయం వద్ద శనివారం తెల్లవారు జామున మున్సిపల్ కార్మికులతో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ విస్తరిస్తున్న నగరంలో పెరిగిన పని ఒత్తిడికి సరిపడ కార్మికులను పెంచలేదన్నారు. దీంతో సాలీసాలని కార్మికులతోనే పని చేయించటం వల్ల వారిపై తీవ్రమైన పని భారం పడి కార్మికులు మానసిక వత్తిడికి గురవ్వటంతో పాటు శారీరకంగా పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నగరంలో వీఐపీ కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతుండటంతో పాటు డివిజన్లలో కూడా పనిభారం ఎక్కువగా ఉంటుందన్నారు. నగరంలో పెరుగుతున్న జనసాంద్రతకు ఇప్పుడున్న కార్మికులకు పొంతన లేదని, అదనంగా మరో 2వేల మంది కార్మికుల వరకు అవసరముందన్నారు. కార్మకుల సంఖ్యను పెంచి వారిపై పని భారాన్ని తగ్గించటంతో పాటు నగరాన్ని ఆరోగ్యంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని పాలక వర్గాలకు సూచించారు. పెరిగిన పని భారానికి అనుగుణంగా పనికి తగ్గ వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఏవీఎస్.చలం, యూనియన్ గౌరవాధ్యక్షులు జెక్కి జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరారావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల అభివృద్ధిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే వెనిగండ్ల గళం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడలోని టిడ్కో ఇళ్లలో నివాసించే ప్రజలు పడే బాదలను తొలిసారి అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం శాసనసభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ఉప శాసనసభాపతి కృష్ణంరాజు మాట్లాడే అవకాశాన్ని కల్పించారు. కాలనీలో కనీస మౌలిక వసతులను కూడా గత పాలకులు ఏర్పాటు చేయలేకపోయారన్నారు. కాలనీ ఏర్పాటుకు ఏమాత్రం సంబంధం లేని రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటుచేసేందుకు ప్లాట్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. మజ్జిగ పంపిణీకు 28 లక్షలు ఖర్చు చేశారంటే, ఏ స్థాయిలో అవినీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. టిడ్కో కాలనీలో ప్రస్తుతం 3వేల 900వందల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, వారికి మంచినీరు, పారిశుధ్యం వంటి కనీస వసతులు ఏర్పాటు చేయడానికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

అభివృద్ధి పనులపై రివ్యూ సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : డివిజన్‌లో అభివృద్ది పనులపై నిర్వహించే రివ్యూ మీటింగ్‌లో భాగంగా స్థానిక 12వ డివిజన్‌లో జిమ్ సెంటర్ నందు శనివారం రివ్యూ మీటింగ్ జరిగింది. డివిజన్ స్పెషల్ ఆఫీసర్ వసీం బేగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రివ్యూ మీటింగ్‌లో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, అసిస్టెంట్ కమిషనర్ వేంకటేశ్వరరావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ బాబు శ్రీనివాసన్ పాల్గొని 12వ వార్డులోని శానిటేషన్, ఎమెనిటీస్, ప్లానింగ్ తదితర అంశాలపై రివ్యూ నిర్వహించారు. సచివాలయ సిబ్బందికి ఎన్‌సీపీఐ మరియు జీఈవో టాగింగ్ సర్వేపై సూచనలు, సలహాలు ఇచ్చారు.

కాంగ్రెస్ గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జిగా శిష్టా

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జిగా శిష్టా దత్తత్రేయులను నిమించడం అభినందనీయయని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు వడ్డాది రాజేష్ అన్నారు. శనివారం స్థానిక అతిధి ఇన్ హోటల్‌లో పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో గుడివాడ నియోజవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జిగా శిష్టా దత్తత్రేయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్యకర్తలు బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు.

అసెంబ్లీ సమావేశాలకు విద్యార్థులు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలతో వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పిజీ కళాశాల విద్యార్థులు శనివారం నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలను తిలకించారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి సూచనలతో రాజా నీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎం సుందర్రావు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు ఎస్కెరఫియా, జే కే సి సభ్యులు రాజేష్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు గ్యాలరీలో కూర్చుని శనివారం ఉదయం నుంచి నిర్వహించిన కార్యక్రమాలను తిలకించారు. కళాశాల బృందంపాటు కమిషనర్ కార్యాలయం అధికార వర్గాలుపాల్గొన్నారు.

యలమర్రు గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో మండలంలోని యలమర్రు గ్రంథాలయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిణి జే విజయలక్ష్మి శనివారం తెలిపారు. అంతకుముందు గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య మొదలైన ప్రముఖులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబేద్కర్, పద్మావతి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులు పూజనీయులు

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంచుకుంటున్నారంటే నాడు గ్రంథాలయ ఉద్యమకారుల పోరాటాలఫలితమేనని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత తెలుగు పండితులు విద్వాన్ చింతలపాటి పూర్ణచంద్రరావు(కూచిపూడి) పేర్కొన్నారు. పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎనిమిది నుంచి 10వ తరగతి విద్యార్థులకు గ్రంథాలయ ఉద్యమకారుల జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం పాలకురాలు తూములూరికృష్ణకుమారితో పాటుపాఠకులు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు మొదటి బడి అంగన్‌వాడి

విశాలాంధ్ర-గన్నవరం : విద్యార్థులకు మొదటి బడి అంగన్వాడి కేంద్రం అని సర్పంచ్ నిడమర్తి సౌజన్య అన్నారు గన్నవరంలోని రాయి నగర్ అంగన్వాడి కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. పిల్లలు గర్భిణీ బాలింతల పౌష్టిక ఆహా పదార్థాలు సమగ్రంగా అమలు చేయాలని సూచించారు. పిల్లలు తల్లిదండ్రులు కూడా కావాలా కలిపించాలని అన్నారు.

నాటి ఉద్యమకారులు త్యాగమే నేటి యువతకు స్ఫూర్తి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఆనాటి గ్రంథాలయ ఉద్యమకారుల త్యాగాలే నేటి యువతరానికి స్ఫూర్తి ని కె.సి.పి. జి.యం. వి.వి.పున్నారావు అన్నారు.శనివారం అగినపర్రు గ్రంథాలయం లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులైన పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య గాడిచర్ల హరి సర్వోత్తమ రావు పాతూరి నాగభూషణం డా,, ఎస్ ఆర్ రంగనాథ్ ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిజియం డి.వెంకటేశ్వర్లు డి.యం.రామచంద్ర రావు (వీరంకిలాకు) గ్రంథాలయాధికారి బి.లావణ్య గ్రామస్థులు విద్యార్థులు పాల్గొన్నారు. కాగ పమిడిముక్కల కపిలేశ్వరపురం మేడూరు పెనుమత్స గ్రంథాలయాలలో ఉద్యమకారులకు ఘనంగా నివాళులు అర్పించారు.

ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ ను రద్దు చేయాలి అని దళిత బుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వఇంచిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకవేళ వర్గీకరణ చేస్తే ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఇదే చివరి అధికార ప్రభుత్వం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి మహాలక్ష్మి. పార్టీ జిల్లా అధ్యక్షులు కొలకూరి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఘనంగా దీపోత్సవం

విశాలాంధ్ర-విస్సన్నపేట : మండలంలో కార్తీకపౌర్ణమి పురస్కరించుకుని హిందూ దేవాలయాల్లో భక్తులు కిటకిటలాడారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, దీపోత్సవాలను ఘనంగా నిర్వహించారు. నరసాపురం సూర్యదేవాలయాన్ని గ్రామ ప్రముఖుడు, రాష్ట్రీయ బ్రాహ్మణసమితి జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళలు పెద్దఎత్తున రంగవల్లులు, దీపాలతో అలంకరించారు. విస్సన్నపేట శివాలయం చైర్మన్ వెంపటి శ్రీకృష్ణ జనార్ధనరావు దంపతుల ఆధ్వర్యంలో జ్వాలా తోరణం నిర్వహించారు. కొండపర్వ మల్లయ్యస్వామి దేవాలయం వద్ద దీపారాధన చేసేందుకు భక్తులు బారులు తీరారు.

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: జాతీయ పత్రికా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎస్ఐ రామకృష్ణ, ఎంపీడీఓ సిహెచ్.చిన్నరాట్నాలు, గ్రామ ప్రముఖులు మురుగుల ప్రసాద్, వెంపటి వేమన తదితరులు పాల్గొన్నారు. పత్రికల ప్రాధాన్యత, పాత్రికేయుల విధులపై ఈ సందర్భంగా ప్రసంగించారు.

అంగన్‌వాడి చిన్నారులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని గురువిందగుంట గ్రామ విద్యావేత్త, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ పిల్లలమర్రి వాసుదేవ మూర్తి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు దుస్తులు, దుప్పట్లు తన సొంత నిధులు వెచ్చించి శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి జనార్ధన కృష్ణ, పిల్లలమర్రి స్వర్ణ సుందరి, పిల్లలమర్రి వాసుదేవ్, హెచ్‌ఎం వనజ, అంగనవాడి కార్యకర్త అన్నపూర్ణ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అనుకూల వరి వంగడాలనే సాగు చేసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి : రబి సీజన్లో సాగు చేసే ఆరుతడి పైరులైన మినుము, పెసర పంటలకు అనుకూలంగా ఉండే వరివంగడాలను ఖరీఫ్(సార్వ) లో సాగు చేసుకుంటూ రైతులు కాలానుగుణంగా వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని సాగు చేసే వరివంగడాలు సైతం తక్కువ రోజులలో ఎక్కువ దిగుబడులను ఇచ్చేవరిపైరు సాగు చేసుకొని అధిక దిగుబడులు పొందాలని లామ్ ఫాం పరిశోధన సంచాలకులు డాక్టర్ పి వి సత్యనారాయణ పేర్కొన్నారు. కృష్ణాజిల్లాలోని మొవ్వ గ్రామంలో రైతు, పాల సోసైటీ అధ్యక్షులు మండల కోటేశ్వరరావు ప్రయోగాత్మకంగా సాగుచేసిన ఫౌండేషన్ సీడ్ ఆర్ జి ఎల్ 70 34, ఆర్ జి ఎల్ 70 39 రకాలను పలువురు శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లా వరి సాగుకు అనుకూలమైన డెల్టా ప్రాంతమని పేర్కొన్నారు. నవంబర్ 20వ తారీకు లోపు కోతకు వచ్చే 150 రోజుల లోపు వరి వంగడాలైన ఆర్జీఎల్ 70 34 7039 సన్న రకాలు సాగు ఎంతో ఉపయోగకరమైన పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు సైతం సిఫార్సు చేసిన ఈ రకాలు దోమపోటుకు తట్టుకొని పడిపోకుండా ఉంటుందని, ఎకరానికి 40 నుంచి 45 బస్తాలు దిగుబడి లభిస్తుందని పేర్కొన్నారు. ఈప్రాంతంలోని రైతులు అధికంగా ఎంటీయు1061, ఎం టీ యు 1318 సాగు చేస్తున్నారని యువర్ కం టు సాంకేతికపరంగా ఎంతో ముందుకు వెళ్లిన ఈ రోజులలో కాలాన్ని గుణంగా వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని సన్నబియ్యం రకాలను సాగు చేసుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం డైరెక్టర్ డాక్టర్ కే పార్థసారథి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి సుధారాణి, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ బి నవీన్ ఇతర శాస్త్రవేత్తలు డాక్టర్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ ఎం వెంకటలక్ష్మి, యశ్వంత్ కుమార్, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది తోపాటు రైతులు మండవకోటేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ మండవ రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

బాలల చిత్రాలను వీక్షించాలి

విశాలాంధ్ర-తెనాలి : బాలలందరూ బాలల చిత్రాలను వీక్షించాలని తద్వారా విజ్ఞానం, వినోదం, సంస్కృతి తెలుసుకోవచ్చని బాల నటుడు మాస్టర్ పుష్కర చెప్పారు. తెనాలి, బుర్రిపాలెం రోడ్డులోని శ్రీవివేకానంద సెంట్రల్ స్కూల్ ఆవరణలో గల ఏవియస్ ఎంటర్‌టైన్‌మెంట్ థియేటర్‌లో శనివారం జరిగిన బాలల చిత్రాల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాలనటుడు నృత్యాలు, పాటలు, మాటలు, మిమిక్రి ప్రదర్శిస్తూ బాలలను ఆనంద డోలలో ముంచెత్తాడు. నటనతో పాటు బాలలు విద్యనభ్యశించాలని సంగీత, సాహిత్య, నృత్య, వివిధ దేశాల సంస్కృతులను తెలుసుకునేందుకు బాలల చిత్రాలు దోహదపడతాయని చెప్పారు. ఫిలిం క్రిటిక్స్, వివేకా విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.కె.రామరాజు మాట్లాడుతూ వాస్తవాలను ప్రతిబింబించి బాలల మానసిక పరిణతిని సృజనాత్మక శక్తిని పెంపొందించే బాలల చిత్రాలను ప్రదర్శించి వారి అభ్యున్నతికి ఫిలిం సొసైటిలు కృషి చేయాలని చెప్పారు. చిల్డ్రన్స్ ఫిలిం సొసైటి ఎ.పి. ఛైర్మన్ డా.రాయపాటి వీరనారాయణరావు మాట్లాడుతూ బాలల చిత్రాల ప్రాధాన్యతను ఫిలిం సొసైటి ప్రదర్శిస్తున్న సినిమాల గురించి వివరించారు. బాలనటుడు పుష్కర ప్రేమ ఎంతో మధురం సీరియల్‌లో నటిస్తూ వీక్షకుల హృదయాలలో నిలిచిపోయారన్నారు. విశ్వం, దేవర, తార, భగవత్‌కేసరి తదితర చిత్రాల్లో నటించారని భవిష్యత్తులో ఇంకా ఎన్నో చిత్రాల్లో నటించాలని ఆకాంక్షను తెలిపారు. ఈ సందర్భంగా కొల్లిపర పాఠశాలల బాలలకు బాలల చిత్రాలను ప్రదర్శించారు. బొల్లిముంత కృష్ణ, కనపర్తి రత్నాకర్, మురళి, వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

'నవ్యాంధ్ర రాష్ట్ర చైతన్య సదస్సు, ఘంటసాల సంగీత విభావరి' జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 18న గుంటూరులో జరగనున్న 'నవ్యాంధ్ర రాష్ట్ర చైతన్య సదస్సు, ఘంటసాల సంగీత విభావరి'ని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం గుంటూరు అన్నదానం సమాజం నందు పోస్టర్ ఆవిష్కరణ గావించారు. ఆహ్వాన సంఘ కన్వీనర్లుగా మిరియాల ప్రసాదరావు, డి.బాలస్వామి వ్యవహరించారు. మిరియాల వాసు, పప్పుల దేవదాస్, శ్రీనివాసరావు, శెట్టి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్
ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే..

విశాలాంధ్ర-మంగళగిరి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, సుప్రీం కోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పు రద్దు చేయాలని మాల సంఘాల అధ్యక్షులు మల్లెల వెంకట్రావు డిమాండ్ చేశారు. శనివారం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీల స్థితిగతులను అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా కమిషన్‌ను నియమించే అధికారం లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం జాతీయ ఎస్సీ కమిషన్ ఉండగా వేరొక కమిషన్‌ను వేయడం వారు కోరుకున్న విధంగా తమ రాజకీయ, ఓటు బ్యాంక్ ప్రయోజనాలు కోసం మాత్రమే రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ వేశారని ఆయన మండిపడ్డారు. మాల సామాజిక వర్గాన్ని అణిచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఏదో విధంగా తప్పుడు లెక్కలతో మాదిగలకు ఎక్కువ ప్రయోజనాలు కల్పించే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని వెంకట్రావు అన్నారు. వీటిని అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు, రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్, రాష్ట్ర అధ్యక్షులు బేతాళ శరత్ బాబు, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు చప్పిడి వెంగళరావు, జై భీమ్ పీపుల్స్ జేఏసీ అంబటి కొండల రావు, జాతీయ అధ్యక్షులు అంబేద్కర్ ఆశయ సమాజ్, దండేల కృష్ణ, జి.శుభకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-తుళ్లూరు : శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఆదివారం స్థానిక హెచ్ ఎస్ ఆర్ కల్యాణ మండపం ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బండ్ల ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బండ్ల పట్టాభి రామయ్య శనివారం తెలిపారు. బండ్ల చారిట్రబుల్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్య బృందం అన్ని రకాల కంటి వైద్య పరీక్షలు నిర్వహించి శుక్లాలు ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని పట్టాభిరామయ్య తెలిపారు. ఆపరేషన్ చేయించుకునే వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు బస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.

కెటిల్‌బెల్ ఛాంపియన్‌షిప్‌లో జావీద్ అహ్మద్‌కు కాంస్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 'వరల్డ్ కెటిల్‌బెల్ స్పోర్ట్స్ ఫెడరేషన్(డబ్ల్యుకెఎస్ఎఫ్)ఆసియా/ ఓషియా నియా ఆధ్వర్యంలో ఈ నెల 8నుంచి 10వ తేదీ వరకు పుణేలో జరిగిన కెటిల్‌బెల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గుంటూరుకు చెందిన ఎండీ జావీద్ అహ్మద్ కాంస్య పతకాన్ని సాధించినట్లు ఏపీ గిరేఓయ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పీవీ రాఘవ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వన్ ఆర్మ్ లాంగ్ సైకిల్ (24 కేజీలు) కెటిల్ బెల్ 10 నిమిషాల ఈవెంట్‌లో ఎండీ జావీద్ అహ్మద్ ఒక కాంస్య పతకం సాధించారు.

డాక్టర్ పాదిలి ప్రసాద్ సేవలు ఎనలేనివి: లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు ప్రముఖ ఎన్ఆర్ఐ డాక్టర్ పాదిలి ప్రసాద్ 15 ఏళ్ల క్రితం రూ.5 కోట్లు విరాళంతో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణం కోసం అందించిన దాతృత్వం ఎనలేనిదని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కొని యాడారు. శనివారం పాదిలి ప్రసాద్ జనచైతన్య వేదిక కార్యాలయాన్ని సందర్శించి, తన అనుభవాలను పంచుకు న్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ పాదిలి ప్రసాద్ సూపర్ స్పెషాలిటీ బ్లాక్ పైన మరో రెండంతస్తుల నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం లభించిందని, వాటి నిర్మాణా నికి కావాల్సిన నిధులు సమకూర్చుకోగలగామని తెలిపారు. జింఖానా సంస్థ సహకారంతో మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం నిర్మాణానికి ప్రవాసాంధ్ర వైద్యులు రూ.100 కోట్ల విరాళాలు అందించారని, త్వరలో ప్రారంభించుకోగలుగుతున్నామని, తద్వారా పేద గర్భిణీలకు, శిశువులకు ఆధునిక వైద్యం అందించగల మని సంతోషాన్ని వ్యక్త పరిచారు. డాక్టర్ వెనిగళ్ళ బాల భాస్కర రావు, డాక్టర్ పీవీ హనుమంతరావుల సమన్వయంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిని జింఖానా నిధులతో మరింతగా అభివృద్ధి చేసుకో గలమని ధీమా వ్యక్తం చేశారు. బొంగరాలబీడులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ఆరు ఎకరాల స్థలానికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో ప్రహరీ నిర్మించి, రోగులకు మరింత సేవలందించడానికి ఉపయోగించాలనే సంకల్పాన్ని స్వాగతించారు. నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, కల్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పెదకాకాని : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలోని శ్రీ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'మాదకద్రవ్యాలు-ఆరోగ్యంపై ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ బి.రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా 50 ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో ఈ నెల నవంబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వివిధ రకాల(ఉపన్యాసం, చిత్రలేఖనం, వ్యాసరచన, పాటలు, నాటిక ప్రదర్శన) పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.తిరుపతి రావు మాట్లాడుతూ పోటీలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. మొదటి బహుమతి పై అబుభక సిద్దిక్‌కు, రెండవ బహుమతి బి.రజితకు, మూడవ బహుమతి ఎస్‌కే మల్లిక్ సుల్తానాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ.ఇంద్రావతి, ఎం.జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత వృత్తి పరిరక్షణకు
రూ.2 వేల కోట్లు కేటాయించాలి: బండారు

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేతలను విస్మరిస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు జరిగిన అన్యాయాన్ని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనందప్రసాద్ అన్నారు. శనివారం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆయన అన్నారు. చేనేత వృత్తి పరిరక్షణ కోసం రూ.2 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మూడు లక్షల మంది చేనేత కార్మికులు ఉన్నారని, గత ప్రభుత్వం కేవలం 80 వేల మందికే నేతన్న నేస్తమ్ అమలు చేయడం దారుణమని అన్నారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సహకార సంఘాలకు పునర్జీవం పోస్తామని చెప్పి పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేయాలని, బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆల్ వీవర్స్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఇనమాల శివరాంప్రసాద్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, వాస పల్లపురాజు, రామనాథం పరమేశ్వరరావు, బల్ల వెంకటరమణ, గుర్రం చిన్న వీరయ్య, బత్తూరి మోహనరావు, అల్లక తాతారావు, వినాయక రావు, గజవల్లి వెంకటకృష్ణ, దొడ్డి ఈశ్వరరావు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవ్‌భారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (వెస్ట్), ముంబయి 400015. మహారాష్ట్ర. CIN No.: U65922MH2005PLC272501

సెక్యూరిటైజేషన్ యాక్ట్ ఆఫ్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఏదైతే, వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, దీని హెడ్ ఆఫీసు ముంబయి ద్వారా, దిగువ రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులుకు ప్రకటన ఇవ్వడమేమనగా, విహెచ్ఎఫ్‌సిఎల్ నుండి వారిచే పొందిన రుణ సదుపయాలను అసలు మరియు వడ్డీలను తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెంది మరియు సదరు సదుపాయం నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా మారినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి వారు గతంలో తెలిపిన వారి చిరునామాలకు నోటీసు జారీచేయబడినది, అయితే అది వెనుదిరిగినది మరియు దానికి సంబంధించిన బహిరంగ ప్రకటన రూపేన ఇందుమూలంగా మీకు తెలియజేయబడుచున్నది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు& రుణ ఖాతా నం.	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & సమయం	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ
చిరంజీవి గణిపిశెట్టి (అభ్యర్థి), గణిపిశెట్టి వరమ్మ (సహ-రుణగ్రహీత), గణిపిశెట్టి శ్రీనివాస రావు (సహ-రుణగ్రహీత), భూలక్ష్మి గణిపిశెట్టి (సహ-రుణగ్రహీత), శ్రీకళ్యాణి గణిపిశెట్టి (సహ-రుణగ్రహీత), వారయ్య గణిపిశెట్టి (సహ-రుణగ్రహీత). HL0000000020159	24 అక్టోబర్-24/ 09 అక్టోబర్ 24 నాటికి రూ.4,66,636/- దానిపై తదుపరి వడ్డీ& చార్జీలు.	నూతలపాడు, ప్రహూర్, పర్చూర్, ఆం.ప్ర.-523169 వద్ద వార్డు నం.11, డోర్ నం.8-68ఎ, విస్తీర్ణం 145.2చ.గ.లు., ఉత్తరం: సర్కార్ డొంక 54 లింకులు, దక్షిణం: గణిపిశెట్టి వేంకటేశ్వర్లు సైటు 73 లింకులు, తూర్పు: పోగుల కోటేశ్వర రావు & ఇతరుల సైటు 46 లింకులు, పడమర: వెండర్స్/ గీచుపల్లి పెద్దన్న & ఇతరులకు చెందిన ఉమ్మడి దారి-47 లింకులు.
హరి శంకర రావు నిమ్మ (అభ్యర్థి), సాయి లక్ష్మి పార్వతి నిమ్మ (సహ-రుణగ్రహీత), అర్జున రావు నిమ్మ (సహ-రుణగ్రహీత), వెంకట రమణ నిమ్మ (సహ-రుణగ్రహీత) LP0000000004389 & LP0000000048686	24 అక్టోబర్-24/ 09 అక్టోబర్ 24 నాటికి రూ.6,76,835/- దానిపై తదుపరి వడ్డీ& చార్జీలు.	గుడివాడ హామ్లెట్, యెరుకలపాడి గ్రామం, తెనాలి మండలం, గుంటూరు, సుబ్రమణ్యేశ్వరస్వామి టెంపుల్ దగ్గర, తెనాలి, ఆం.ప్ర.-522306 వద్ద డోర్ నం.ఎస్-124 దగ్గర, గుడివాడ యొక్క డి.నం.548/3 లోగల డోర్ నం.8-126 సైటు విస్తీర్ణం: 72.6చ.గ.లు (653.40చ.అ.లు), ఉత్తరం: యెర్రసాయేల్ సరోజిని ల్యాండ్ 62 లింకులు, దక్షిణం: నిమ్మ బసవేశ్వర రావు ఆస్తి 62 లింకులు, తూర్పు: నిమ్మ బసవేశ్వర రావు ఆస్తి 224 లింకులు, పడమర: పంట కాలువ (వ్యవసాయ కాలువ) 23 లింకులు.

నోటీసు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎవరైతే వర్తించుదురో), ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది, విఫలం చెందిన పక్షంలో, ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.
సదరు నోటీసు సెక్షన్ 13(13) క్రింద కూడా ఇవ్వబడినదని దయచేసి గమనించగలరు మరియు రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులు సదరు తాకట్టు ఆస్తిని విక్రయం/లీజు/బదిలీ చేయలేరని దయచేసి గమనించగలరు.

తేది: 17.11.2024
ప్రదేశం: గుంటూరు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

CHANGE OF NAME

I, YARRABIKKI CHINA ANJANEYULU (Old Name), S/o. Yarrabikki Venkata Subbaiah, Resident of Door No.8-233-2, Bhiminenivaripalem Village, Medikonduru Mandal, Guntur District - 522438, Andhra Pradesh. I have changed my name as YARRABIKKI CHINNA ANJANEYULU (New Name) S/o. Yarrabikki Venkata Subbaiah. Hereafter my name is known as YARRABIKKI CHINNA ANJANEYULU (New Name) S/o. Yarrabikki Venkata Subbaiah.

పేరు మార్పుచేయుట

షేక్ మోహమ్మద్ ఆరీపుద్దీన్, తండ్రి: షేక్ జానీ బాషా, డోర్.నెం.7-598/1, నిడమర్రు రోడ్, బిలాల్ మసీదు దగ్గర, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. నా అసలు పేరు షేక్ మోహమ్మద్ ఆరీపుద్దీన్, కాని నా పాస్‌పోర్టు నందు మొహమ్మద్ ఆరీపుద్దీన్ గా రికార్డుఅయినది. పై రెండు పేర్లు నావేనని ఇందుమూలముగా తెలిజయేయటమైనది.

లింకు దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటి, కొరిటెపాడు, ఆంజనేయపేట, 2వ లైను, డోరు నెం.4-14-9/3రు కాపురస్తులు ఉల్లంగుల వెంకటేశ్వర్లు గారి కుమారుడు ఉల్లంగుల ఏడుకొండలు (సెల్: 9666082683) అను నేను తెలియజేయునది: నా పేరిటకు కాలువ సాంబశివరావు గారు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం.69265/2024 (గుంటూరు ఎస్ఆర్ఓ)రుగా రిజిష్టరు చేసినారు. కాలువ సాంబశివరావు గారికి పదరాస్తి విక్రయ దస్తావేజు నెం.6510/2015 (గుంటూరు ఎస్ఆర్ఓ) రుగా రిజిష్టరు కాబడినది. ఈ రెండు ఒరిజినల్స్ నా వద్ద కలవు. అయితే వీటికి సంబంధించిన లింకు దస్తావేజులు అయిన 1). ద.నెం.472/2015, 2). ద.నెం. 559/2013, 3). ద.నెం.6176/2012 మరియు 4). ద.నెం. 10670/2006 (గుంటూరు ఎస్ఆర్ఓ) నాలుగు ఒరిజినల్స్‌ను ది.01-10-2024న ఒక కవరులో పెట్టుకుని బృందావన గార్డెన్స్‌కు వెళ్లి జిరాక్సు తీయించుకుని, సమీపంలోని దసపల్లా హొటల్‌లో టిఫిన్ తిని మరలా ఇంటికి బయలు దేరు సమయంలో చూసుకొనగా ఒరిజినల్ దస్తావేజులు గల కవరు కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడలపై చిరునామాలో తెలియజేయగలరు.

జీవీకి ఘన సత్కారం

విశాలాంధ్ర-వినుకొండ: ప్రభుత్వ చీఫ్ విప్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన జీవీ ఆంజనేయులును వినుకొండ పట్టణ టీడీపీ నాయకులు శనివారం గుంటూరులోని ఆయన స్వగృహంలో పూల మాలలతో ఘనంగా సత్కరించి అభివందనాలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ షేక్ కొండ్రముట్ల సుభాని, పల్నాడు జిల్లా ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు చికెన్ బాబు, వినుకొండ పట్టణ మైనార్టీ సీనియర్ నాయకులు పటాన్ సుభాని ఖాన్, వినుకొండ పట్టణ కార్యదర్శి పువ్వాడ కృష్ణ, మైనార్టీ సీనియర్ నాయకులు కల్లూరి కరిముల్లా, పతేషా, వినుకొండ పట్టణ మాజీ కార్యదర్శి సిద్దారావు, ఫరీద్, టిఎన్‌టియుసి అధ్యక్షులు అక్బర్ బాషా, 23వ వార్డు ప్రెసిడెంట్ షబ్బీర్, యువ నాయకులు హుస్సేన్ ఖాన్, మహబూబ్ బాషా, మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు ఖలీల్, 16వ వార్డు ప్రెసిడెంట్ చల్ల శ్రీను పాల్గొన్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలో అన్ని వీధి దీపాలను వెలిగేలా చేస్తామని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. పట్టణ పరిధి లోని అన్ని వీధి దీపాలను మరమ్మతులు చేయించారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని వీధి దీపాలను తనిఖీ చేశారు. వీధి దీపాల పరిస్థితిని పనితీరుని పరిశీలించి కమిషనర్ ఎలక్ట్రీషియన్ జానీ బాషాకు, వీధి లైట్ల మరమ్మతులు, నిర్వహణను వేగవంతం చేయాలని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఆదేశించారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని తక్కెళ్ళపాడు ఇన్చార్జి సర్పంచి కిచ్చంశెట్టి లక్ష్మీ రజనీ, లక్ష్మీ నారాయణ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అయ్యప్పస్వామికి అభిషేకాలు, మహా పడిపూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భజనకు యరపతినేని నిఖిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పీఆర్కే, జీఆర్కే గురుస్వాముల నేతృత్వంలో నిర్వహించిన భజనతో పాటు అయ్యప్ప గీతాలు అలరించాయి.

సచివాలయాల వద్ద ఆందోళన జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కారంపూడి : ఈ నెల 18వ తేదీన మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ ఆ పార్టీ మండల కార్యదర్శి షేక్ సైదా శనివారం కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతు గత వైసీపీ ప్రభుత్వం నివాసానికి పనికిరాని చోట ఇళ్ల స్థలాలు ఇచ్చిందని, నిర్మాణానికి కేవలం రూ 1,80 వేలు మాత్రమే కేటాయించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు భూమి ఇచ్చి, నిర్మాణానికి రూ 4 లక్షలు ఇస్తామన్నారు. అధికారం వచ్చిన తరువాత హామీలను అమలు చేయడంలో మీనామేషాలు లెక్కవేస్తున్నారని ఆయన దుయ్యపట్టారు. ఇంటి నిర్మాణ రంగానికి చెందిన మెటీరియల్ ధరలు పెరిగినందున ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు. గ్రామంలో ఇంటి స్థలాలు లేని వారిని గుర్తించి వారితో ఇంటి దరఖాస్తులను పూరించామన్నారు. 18వ తేదీన సచివాలయాల వద్ద జరిగే ఆందోళన కార్యక్రమంలో ఇంటి స్థలాలు లేని వారు తమ వ్యక్తిగత అర్జీలతో, అదేవిధంగా 1సెంటు, సెంటున్నారా పట్టా ఉన్న వారు 3సెంట్ల వరకు భూమి పెంచాలని అర్జీలతో ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలనీ సైదా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సురె హనుమంత రావు, గాలం శ్రీను, నూనె వెంకటేశ్వర్లు, సుభాని, చెన్నయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమ నేతలకు నివాళి

విశాలాంధ్ర- దాచేపల్లి : జాతీయ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక గ్రంథాలయంలో పలువురు నేతలకు ఘనంగా నివాళులర్పించారు. గ్రంథా లయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్ఆర్ రంగ నాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమ ణయ్య చిత్ర పటాలకు పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు శివపార్వతి, కేసానపల్లి గీతా గురుకులం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-దుర్గి : ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై అభివృద్ధి ప్రణాళికలను ముందుకు తీసుకువెళ్లేందుకు పని చేయాలని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం 2025-26కు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ఎంపీడీఓ శివప్రసాద్ అధ్యక్షతన ఒక రోజు శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి పర్చడమే శిక్షణ తరగతుల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జడ్పీటీసీ యల్లమం మాట్లాడుతూ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, ఏపీఓ చినవెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వీఏఏలు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధ్యేయం

దేశంలో ప్రతీ పౌరుడు ఆరోగ్యంగా ఉండాలనేదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయమని మండల పరిషత్ అధ్యక్షులు యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి, వి.శ్రీనివాసరావు, వై.లలిత కుమారి, శివమ్మ, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

అయ్యప్పలకు ఎమ్మెల్యే సద్ది ఏర్పాటు

విశాలాంధ్ర-గురజాల : పట్టణంలోని వాగ్దేవి కళాశాల పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప సద్ది షెడ్డులో కార్తీక మాసం పురస్కరించుకొని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు వరుసగా తొమ్మిది రోజులు పాటు మాల ధరించిన అయ్యప్పలకు సద్ది ఏర్పాటు చేశారు. ఒకరోజు ఖర్చు రూ.30 వేలు చొప్పున తొమ్మిది రోజులకు రూ. 2.70 లక్షలు కమిటీ వారికి ఎమ్మెల్యే యరపతినేని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వర్లు, ఆంజనేయ సూరి, శరమళ్ళ హనుమంతరావు, కందిమళ్ల శ్రీనివాసరావు, కట్టమూరి గోవర్ధన, మాల ధరించిన అయ్యప్పలు, శివ స్వాములు, భవాని స్వాములు అందరూ సద్ది కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - కారంపూడి : స్థానిక బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 30 మంది విద్యార్థులకు శనివారం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని డాక్టర్ రమ్య తెలిపారు. రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్, రక్త హీనత, ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తెలి పారు. వినికిడిలోపం, కంటి సమస్యలు, గ్రహణ మొర్రి ఇతర సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి జిల్లా డిఈఐసి సెంటరుకు రిఫర్ చేస్తామన్నారు. అనంతరం స్కూల్ చైర్మన్ బాణావత్ బాలు నాయక్, డాక్టర్ రమ్యకు అభినందనలు తెలియజేశారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రఘుబాబు, సిఆర్పి శ్రీనివాస్ రావు, సిహెచ్.మల్లయ్య, ఆరోగ్య సహాయకులు లాలు నాయక్, ఫార్మసిస్ట్ శివ శంకర్, ఆశా కార్యకర్తలు అనసూయమ్మ, అనురాధ, సల్మా పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన కాంపిటీ షన్స్ పోటీల్లో ఎత్తిపోతల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. వ్యాసరచన పోటీల్లో శ్రీ చందన మొదటి స్థానంలో నిలవగా, డ్రాయింగ్‌లో అంకిత రెండవ స్థానం, ఉపాధ్యాయిని బత్తుల ప్రవల్లికకు నేషనల్ బిల్డర్స్ అవార్డును రోటరీ క్లబ్ నిర్వాహకులు అందచేశారు. అలాగే పలువురు విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు పొందారు. ప్రతిభ కనబరచిన విద్యార్థినులను పాఠశాల హెచ్ఎం దుర్గాభవాని అభినందించారు. ఈ కార్యక్రమములో రోటరీ క్లబ్ నిర్వాహకులు కె.కృష్ణకుమారి, ప్రెసిడెంట్ ఎన్.సురేఖ, సెక్రటరీ డాక్టర్ కె.రామకోటయ్య, నాగురవలి, ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయినులు ఎలిజబెత్ రాణి, వాణి, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

ఓ.ఎస్.నెం.386/2023

బిట్వీన్

బ్యాంక్ ఆఫ్ బరోడా

రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి - వాది

ఎదిరి

మద్దెల సత్యనారాయణ

మరియు ముగ్గురు -- ప్రతివాదులు

టు : 4వ ప్రతివాది : మద్దుల వెంకట కోటయ్య, తండ్రి రామయ్య డోర్.నెం. 1-159, మెయిన్‌బజారు, పాత ఉప్పలపాడు, నూజండ్ల మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, వినుకొండ బ్రాంచి నందు లోన్ తీసుకొని బాకి కట్టనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారీ అగుటకు ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు దావా సమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా... పై కోర్టునందు వాయిదా ది.26-11-2024న అయి ఉన్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారా గాని ఉ।। 10-30 ని।।లకు పై కోర్టు నందు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపగలరు. అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది : 26-11-2024

చాగంటి వీరాంజనేయ చౌదరి

వాది తరపు న్యాయవాది, వినుకొండ

సెల్ : 98480 21892

నిబంధనలు ఉల్లంఘించిన ఫీల్డ్ అసిస్టెంట్లు

చనిపోయిన వారికీ పేమెంట్లు

పని ప్రదేశాలలో వసతులు కరవు

విశాలాంధ్ర-మాచర్ల : జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలులో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ సిద్ధ లింగయ్య హెచ్చరించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలో కొంతమంది ఫస్ట్ ఎయిడ్, మంచినీరు వంటి మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనికి హాజరు కాని వారిని హాజరైనట్లుగా అటెండెన్స్ రిజిస్టర్ దిద్దినట్లు గుర్తించామని, పనిప్రదేశాలలో నేమ్ ప్లేట్లు కూడా ఏర్పాటు చేయలేదని, చనిపోయిన వారి పేర్ల మీద కూడా కొందరికి పేమెంట్లు చేయడం జరిగిందన్నారు. వేలిముద్రలు, సంతకాలు లేకుండానే పేమెంట్లు ఎలా ఇచ్చారని పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. చేసిన పనిదినాల మచ్చర్ రిజిస్టర్లు, ఎంబుక్కు పొంతన లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఒకే ఇంట్లో భార్యాభర్తల పేరిట రెండు జాబ్ కార్డులను మంజూరు చేయించి వారికి పేమెంట్లను ఇచ్చారని, సహకరించిన ఏఫ్‌ఓలపై చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పలు గ్రామాల్లో చనిపోయిన వారికి రోజుల తరబడి పేమెంట్లను వారి ఖాతాలలో జమ చేశారని, నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యంతోనే పలువురు క్రిందిస్థాయి సిబ్బంది అవకతవకలకు పాల్పడటం జరిగిందన్నారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగానికి పాల్పడిన ఉద్యోగుల నుంచి త్వరలో రికవరీలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ జెఎస్ రాజు, ఎంపీడీఓ ఫణికుమార్ నాయక్, కొరటా మల్లికార్జునరావు, ఏపీవో నాగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రైతు సంఘం పోరాట ఫలితమే..

ఊడిజర్ల వరి రైతుల సమస్య పరిష్కారం: రాము

విశాలాంధ్ర-వినుకొండ: ఈనెల 3న మొదలైన ఉడిజర్ల వరి రైతుల ఉద్యమం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ఏమాత్రం వెనక్కి తగ్గకుండా నడపడం జరిగిందని రాము ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఇందులో అభినందించాల్సిన వ్యక్తులు కొందరున్నారు. వారిలో పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి, ఈపూరు మండలం వ్యవసాయ శాఖ అధికారి రామారావు రైతులకు అండగా నిలిచారు. వారి చొరవతో విత్తనాల కంపెనీ ప్రతినిధి గోపాలకృష్ణ మన రైతు సంఘంతో రైతులతో ఈపూరు ఏవో ఆఫీసులో ఈ నెల 11 వ తేదీన సంప్రదింపులు జరిపారు. వారు చెప్పిన ప్రతిపాదన రెండిటిని మన రైతు సంఘం సమన్వయం చేసి శనివారం వినుకొండ ఏవో ఆఫీసులో మరొకసారి రైతులతో వ్యవసాయ అధికారి రామారావు, విత్తనాల కంపెనీ ప్రతినిధి గోపాలకృష్ణ, విత్తనాల షాపు యజమాని మురళీకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము సుమారు రెండు గంటల సేపు చర్చించి రైతులకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చేశారు. 15 రోజులు కూడాగడవకుండానే 250 ఎకరాల సమస్య పరిష్కరించిన ఏకైక సంఘం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అని చెప్పుకోవడంలో ఏమాత్రం ఆలోచించాల్సిన అవసరం లేదు. చేపట్టిన అన్ని సమస్యలు పరిష్కరించటం జరిగింద న్నారు. సమస్య పరిష్కారం ఆయన వెంటనే రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేసి మన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాన్ని రైతులు అభినందించారు. నిజంగా రైతుల కోసం పనిచేసే సంఘం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి వెనిగళ్ళ బాలాజీఅధ్యక్షత వహించారు. వీరితోపాటు అంజిరెడ్డి, సాయిరెడ్డి, కొండల్ రెడ్డి, కోటిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లచ్చిరెడ్డి మరియు 70 మంది రైతులు పాల్గొన్నారు.

బాపూజీ విద్యాలయాన్ని సందర్శించిన చిన్నజీయర్ స్వామి

విశాలాంధ్ర-మంగళగిరి : శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు చాత్ర్య మాస దీక్ష విరమించి ధనుర్మాస ప్రత్యన్న శ్రీకృష్ణ దీక్ష ప్రారంభం కోసం శనివారం సీతానగరంలో ఉన్న విజయ కీలాద్రిలో 108 మంది భక్తులకు శ్రీకృష్ణ దీక్షను చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా ప్రారంభించారని యర్రకుల తులసిరాం యాదవ్ అన్నారు. పెద్ద స్వామి వారి ఆశ్రమం దగ్గరకు వెళుతూ డిసెంబర్ నెల 16 నుంచి మంగళగిరి బాపూజీ విద్యాలయంలో ప్రారంభం కానున్న ధనుర్మాస వ్రత శ్రీకృష్ణ ఏర్పాట్లను వారి సుహస్తాలతోటి కొబ్బరికాయ కొట్టి పనులను పరిశీలించారు. ఇక్కడ కార్యక్రమాలను నిర్విఘ్నంగా కొనసాగించాలని చెప్పడం జరిగిందని, అదేవిధంగా మంగళశాసనాలను బాపూజీ విద్యాలయం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సిబ్బందికి ఇక్కడికి వచ్చిన మంగళగిరి ప్రముఖులకు వికాస తరంగిణి నాయకులకు రాజధాని ప్రాంత పెద్దలందరికీ కూడా ఆయన శుభాశీస్సులు ఉండాలని ఆ స్వామి వారిని కాంక్షించారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ వ్యవసాయ విశిష్టతను చాటుతూ నెహ్రూనికేతన్ ర్యాలీ

విశాలాంధ్ర-తెనాలి : ఆర్గానిక్ (సేంద్రీయ) వ్యవసాయ పద్ధతుల వల్ల ఉప యోగాలను, రసాయన ఎరువుల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ నెహ్రూనికేతన్ విద్యా సంస్థ బాల బాలికలు శనివారం పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి.దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి గీతా కాంత్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. చిన్నా రులు మన రైతులు పడుతున్న కష్టాలతో పాటు వర్షపు

నీటిని ఇంకుడు గుంతల ద్వారా నిల్వ చేసుకునే పద్ధతి ఎలను క్లాష్ మాబ్‌ను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ నేపథ్యంలో మురళీకాంత్ మాట్లాడుతూ వ్యర్థాలతో కంపోస్ట్ ఎరువును ఉప యోగించి వ్యవసాయం చేయడం వల్ల ఆరోగ్యాన్ని కలిగించే ఫలసాయం పొందవచ్చన్నారు. ఈ విషయాలు తెలియజేస్తూ నెహ్రూనికేతన్ విద్యార్థులు పాఠశాలలో చిన్న నమూనా వ్యవసాయ క్షేత్రాన్ని తయారు చేసి ఆర్గానిక్ వ్యవసాయం వల్ల కలిగే లాభాలను వివరించారని అన్నారు. శ్రీమతి గీతాకాంత్ మాట్లాడుతూ ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతి ద్వారా అత్యంత ఎక్కువ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పొందుతూ భూసారాన్ని కాపాడుకోవచ్చని అన్నారు.

ఘనంగా అమ్మవారి తిరునాళ్ల

విశాలాంధ్ర-శావల్యాపురం : మండల కేంద్రమైన శావల్యాపురంలో వేం చేసి ఉన్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి 44వ తిరునాళ్ల మహోత్సవ వేడుకలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయాన్నే అమ్మవారి దేవాలయంలో అర్చకుడు రావిపాటి భరత్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవాలయ చైర్మన్ మద్దినేని హరిబాబు నేతృత్వంలో ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి సమయంలో దేవాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా తితిదే దాససాహిత్య వారి ఆధ్వర్యంలో ప్రత్యేక కోలాటం ఏర్పాటు చేశారు. కోలాటం వేడుకలు గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆదివారం దేవాలయం వద్ద అమ్మవారికి పొంగళ్లు, బోనాలు సమర్పణ, సాయంత్రం జెండా ఊరేగింపు, రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు కేతేపల్లి వెంకటేశ్వర్లు, కార్నెమల్లి సాంబశివరావు, రామిరెడ్డి పున్నారెడ్డి, తురుమెళ్ల కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

పుస్తకం.. అక్షర సంపద

విశాలాంధ్ర-రెంటచింతల : పుస్తకం అక్షర సంపదని స్థానిక గ్రంథాలయ అధికారి ఆర్ రాజ కిషోర్ పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లూథరన్ గర్ల్ హై స్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు. ముందుగా గ్రంథాలయ ఉద్యమ పితామహులైన అయ్యంకి వెంకట రమణయ్య, ఆర్ఎస్ రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావుల చిత్రపటాలకు పూలమాలలువేసి వారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు పుస్తక పఠనంపై దృష్టి సారించాలని సూచించారు. గ్రంథాలయంలో అన్ని విషయాలపై పుస్తకాలు అందుబాటులో ఉన్నందున ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వెళ్లడాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. సందేశ్ కుమార్,లూథరన్ గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, గ్రంథాలయ సిబ్బంది కమల పాల్గొన్నారు.

రాబోయే పదేళ్లలో రాజ్యమేలనున్న కృత్రిమమేధ

విశాలాంధ్ర-తెనాలి : రాబోయే పదేళ్లలో శాస్త్ర సాంకేతికలో ఊహించి లేని మార్పులతో కృత్రిమమేధ రాజ్యమేలుతుందని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య చెప్పారు. నేటితరం పిల్లలు ఆ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు.

పావులూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బుర్రిపాలెం రోడ్డులోని శ్రీవివేకానంద సెంట్రల్ స్కూల్ ఆవరణలో గల ఎవియస్ ఎంటర్‌టైన్‌మెంట్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సభకు వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ అధ్యక్షత వహించారు. మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి చేతులమీదుగా దంపతులకు ఆదర్శదంపతుల పురస్కారాన్ని డాక్టర్ లావు రత్తయ్య చేతులమీదుగా ప్రదానం చేశారు. సభలో లావు రత్తయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులు ఇవ్వకున్నా విలువలను నేర్పాలని, ఉపాధ్యాయులు వాటిని అలవరచాలని సూచించారు. పెద్దగా విద్యాగంధం లేకున్న రాజకీయరంగంలో ఎదిగిన నన్నపనేని రాజకుమారిని యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు అనే అంశంపై మాట్లాడారు. సభాధ్యక్షులు వీరనారాయణ మాట్లాడుతూ కాలేజి రోజుల్లో ముకుందరావు తనకు గురువనీ, విద్యాభ్యాసం తరువాత తనకు తొలిగా ఉద్యోగం ఇచ్చింది డాక్టర్ రత్తయ్యగా చెబుతూ వారికి పాదాభివందనం చేశారు. పావులూరి ట్రస్ట్ కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు అమ్మానాన్నలను ఆదరంగా చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. నిరాదరణకు గురువుతున్న తల్లిదండ్రులను చూసి ఆవేదనతో 17ఏళ్ల క్రితం ట్రస్ట్‌ను నెలకొల్పి దార్శికోవన్యాసంతో తల్లిదండ్రుల ప్రాధాన్యతను తెలియజెబుతూ పెద్దలను ఆదరంగా చూసిన ఆదర్శ దంపతులను సత్కరిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో వీఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కాలేజి కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, వివేక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు గుత్తా వెంకటరత్నం, డాక్టర్ కె.రామరాజు, పావులూరి భాను మూర్తి మాట్లాడారు. పట్టణంలోని వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

బాల బాలికలకు పౌష్టికాహారం అందించాలి

విశాలాంధ్ర-అమరావతి : స్థానిక గురుకుల పాఠశాలలో చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమం శనివారం జరిగింది. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి



అధికారిణి పార్వతి అత్తలూరు పీహెచ్‌సీ శివ రత్నకుమార్ పాల్గొని 6 నెలల నుండి 18 సంవత్సరాలలోపు పిల్లలకు హెల్త్‌కార్డులు డాక్టర్ శివరత్నకుమార్ అందజేశారు. వీటి కారణంగా బాల బాలికల పూర్తి ఆరోగ్య వివరాలు నమోదు చేస్తారని, పూర్తి హెల్త్ చెకప్ నిర్వహించి వారివారి పూర్తి ఆరోగ్య వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తారని అన్నారు. అమరావతి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు హనుమంతరావు మాట్లాడుతూ బాల బాలికలకు మెరుగైన పౌష్టిక ఆహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, ఎస్బీఐ ఎదుట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008.

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ [(నిబంధనల 8(6) చూడుము)] ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ ప్రకటన(అనుబంధం-4-ఎ), (నిబంధన 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ , 2002 (ఇకమీదట "చట్టం") కింద 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015 వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్)కి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. రూ.3,70,289 ల బకాయిలను రాబట్టుకునేందుకు హెచ్‌హెచ్‌ఎఫ్ అధీకృత అధికారి ("ఏఓ") **"ఎచ్చట ఉన్నది ఉన్నట్లు & ఏమున్నదో అది ప్రాతిపదిక"**పై విక్రయించే హక్కుతో చట్టంలోని 13(12) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాధీనం చేసుకున్న ఈ కింద పేర్కొన్న రుణ ఖాతాల్లో హామీగా పెట్టబడిన ఆస్తి/లను విక్రయించెదరు. దిగువ సంతకందారు వెబ్‌సైట్: **www.bankeauctions.com**లో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా విక్రయాన్ని నిర్వహించెదరు.

వ. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	మొత్తం బకాయి	స్వాధీనత తేదీ	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ చేసే తేదీ
1.	1. శ్రీ చిన్న ప్రకాశరావు తురక, తండ్రి తురక భూషణం (రుణగ్రహీత), 2. శ్రీమతి ప్రసన్న తురక భర్త చిన్న ప్రకాశరావు తురక (సహ-రుణగ్రహీత) ఆర్/ఓ. డి.నం. 6-36, గోరంట్ల, గుంటూరు, అపోస్టల్ చర్చి ఎదుట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522034. రుణఖాతా సంఖ్య: AP/VWD/ BENZ/A000000373	07-07-2022 రూ. 27,03,304/-	11-11-2024 నాటికి మొత్తం బకాయి రూ. 21,28,393/-	24-01-2023	రూ. 24,00,000/-	25-11- 2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 04-12-2024 సా.5 గం.వరకు
				బిడ్ పెంపుదల మొత్తం: 10,000/-	ఇఎండి: రూ. 2,40,000/-	ఇ-వేలం తేదీ/సమయం: 05-12-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.

స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: గుంటూరు జిల్లా, కొరిటిపాడు సబ్ రిజిస్ట్రార్, గోరంట్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ, డివిజన్ నం.469/3, సబ్ డివిజన్ నం.469/3సిలో డోర్ నం.6-36, అసెస్‌మెంట్ నం.887 ఆధారంగా ఉన్న 60.6 చదరపు గజాలు లేదా 50.59 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆర్‌సిసి పైకప్పు భవనం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: బి.వెంకయ్య ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్, పడమర: చెన్నయ్య ఆస్తి, ఉత్తరం: టి.వీరయ్య ఆస్తి.

చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం: HHFLTDAPVWDBENZA373 డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్:-HDFC0004989

ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయానికి సంబంధించిన నిబంధనలు షరతులు: **1.** ఆస్తి "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు & ఏదైతో ఉందో అది & రికోర్స్ బేసిస్ లేని ప్రాతిపదికపై" విక్రయించబడును. అటువంటి విక్రయం ఎలాంటి వారంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. **2.** ఆస్తి / ఆస్తుల వివరాలు (అనగా. ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్‌క్రెడిటార్‌కు తెలిసిన ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా విస్మరించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ జవాబుదారీగా కాదు. వాస్తవంగా ఉన్న విస్తీర్ణం& కొలతలు భిన్నంగా ఉండవచ్చు. **3.**సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా జారీ చేయబడిన ఇ-వేలం విక్రయ నోటీసు.. సాధారణ ప్రజానీకానికి బిడ్‌లను సమర్పించమని కోరుతూ ఆహ్వానం. ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు పరిగణించబడదు. సెక్యూర్డ్‌క్రెడిటార్ వద్ద దస్తావేజుల నకళ్లను పరిశీలించాలని, బిడ్‌లను సమర్పించే ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / ఆస్తిపై ప్రభావం చూపే బకాయిల ప్రస్తుత స్థితి గురించి స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని ఆసక్తిగల బిడ్డర్లకు సూచించడమైనది. **4.** వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే ఉంటుంది లేదా వేలం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ ప్రొవైడర్ M/sC1 IndiaPrivate Limited, వారు ఇ-వేలం ప్లాట్‌ఫాం ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి, సమన్వయం చేస్తారు. **5.** బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సొంత సిస్టమ్ స్తంభించడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. **6.** ఇ-వేలం వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం ఉద్దేశిత బిడ్డర్లు **సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదించు నం. 7291981124, 25 26),** సహాయ ఇ-మెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ మొబైల్: 9948182222. ఇ-మెయిల్: andhra@c1india.com ను సంప్రదించవచ్చును. **7.** ఇ-వేలం విక్రయంలో పాల్గొనే బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.com లో తమ పేరును నమోదు చేసుకుని వినియోగదారు ఐడీ,పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుంచి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించడమైనది. **8.** ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధర లో 10శాతం (పైన పేర్కొన్నది) ఉండే రీఫండ్ చేయదగిన ఎర్నెస్ట్ మనీడిపాజిట్ (ఇఎండి)ని డిపాజిట్ (పైన పేర్కొన్నది) చేయాలి. డిమాండ్‌డ్రాఫ్ట్//నెఫ్ట్/ఆర్టీజీఎస్ ద్వారా **"హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట 19-డిసెంబరు-2024 వరకు లేదా అంతకు ముందుగా చెల్లించాలి.** **9.** ఉద్దేశించిన బిడ్డర్లు సీలు వేసిన కవర్‌లో ఇఎండి కోసం తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సరిగా పూర్తి బిడ్ ఫారం (https://www.bankeauctions.com లో అందుబాటులో ఉన్న ఫార్మాట్)ను అధీకృత అధికారి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ , ఆర్/ఓ డోర్ నం. 15-12-12, ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవిన్యూ కాలనీ, కర్నూలు టౌన్ & జిల్లా, ఆంధ్రప్రదేశ్-518003 కు 17-డిసెంబరు-2024 సాయంత్రం 05:00 గంటల వరకు పంపవచ్చును. సీలు వేసిన కవర్‌పై **"హరిజన గోపీనాథ్** యొక్క ఆస్తి కొరకు రుణ ఖాతా సంఖ్యలు **AP/KUR/KURL/A000000487** (పైన పేర్కొన్నట్లుగా) నందు ఇ-వేలం వేలంలో పాల్గొనడానికి బిడ్" అని రాయవలెను. **10.** ఈ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్ M/SC1 India Pvt Ltd కి ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి ఇఎండితో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల (పైన పేర్కొన్న రిజర్వు ధర కంటే ఎక్కువ ధరను కోట్ చేసి, సెక్యూర్డ్‌క్రెడిటార్‌కు పేర్కొన్న ఇఎండీని చెల్లించిన వారు) వివరాలను నిర్ధారిస్తారు. **11.** అర్హత పొందిన బిడ్డర్‌ల మధ్య అర్హత పొందిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి బిడ్డింగ్ ప్రారంభమవుతుంది. బిడ్డింగ్ ప్రక్రియలో ప్రతిసారీ "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారీ ఇ-వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. **12.**ఒకసారి వేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి. **13.** ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడేందుకు తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి అధీకృత అధికారి **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ , ఆర్/ఓ డోర్ నం. 15-12-12, ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవిన్యూ కాలనీ, కర్నూలు టౌన్ & జిల్లా, ఆంధ్రప్రదేశ్-518003** కు మరియు సర్వీస్ ప్రొవైడర్‌కు ఇ-మెయిల్ ద్వారా ధృవీకరించాలి. **14.**విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున బిడ్ మొత్తంలో 25% (ఇఎండితో సహా) డిపాజిట్ చేయాలి మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** పేరిట డిడి/పే ఆర్డర్/నెఫ్ట్/ఆర్టీజీఎస్/చెక్ ద్వారా చెల్లించాలి. **15.** విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్దీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలం అయినట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (ఇఎండీతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది. **16.** విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం, బిడ్ మొత్తంలోని మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి రాతపూర్వకంగా మరింత సమయాన్ని మంజూరు చేయవచ్చు. **17.**విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్ చెల్లించాలి (విక్రయానికి వచ్చిన ఆదాయంలో) మరియు అధీకృత అధికారికి టిడిఎస్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి మరియు అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి సరిపోతుందని భావించి పొడిగించిన ఇతర సమయంలో ఇఎండి సర్దుబాటు చేయడం ద్వారా అమ్మకపు ధర మొత్తాన్ని (1%టిడిఎస్ తగ్గింపు తర్వాత) చెల్లించాలి. విఫలమైతే ధరావత్తు సొమ్ము డిపాజిట్ జప్తు చేయబడుతుంది. **18.** మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) విక్రయ ధృవీకరణపత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధ బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. **19.** మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, ఆపై అన్నిపన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా ఆథరైజ్డ్ ఆఫీసర్ ద్వారా సేల్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. **20.** రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. **21.** అధీకృత అధికారి ఏ కారణం చెప్పకుండానే ఈ-వేలం విక్రయ ప్రక్రియలను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. ఒకవేళ ఇ-వేలం విక్రయాల షెడ్యూల్‌ను షెడ్యూల్ చేసిన విక్రయ తేదీ నుండి 30 రోజులలోపు తదుపరి తేదీకి వాయిదా వేసినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. **22.** అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది, ప్రశ్నించడానికి వీలులేనిది. **23.** బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లందరూ ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. **24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ వి. మస్తాన్‌వలి, మొబైల్ నం: 9885649400** ని సంప్రదించవచ్చును. **25.** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, యొక్క నిబంధన 8(6)కు అనుగుణంగా పైన పేర్కొన్న తేదీ, సమయంలో వేలం విక్రయాన్ని నిర్వహించడం గురించి, రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారులకు ఈ ప్రచురణ 30 (ముప్పై) రోజులుగా నోటీసుగా భావించవలెను.

తేదీ: 17-11-2024, ప్రదేశము: గుంటూరు **సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ప్రత్యేక సూచనలు / జాగ్రత్తలు: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌లో పాల్గొనుటను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించుకోవాలి. అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని ఏర్పాటు చేసుకోవాలని అభ్యర్థించడమైనది. తద్వారా వారు అటువంటి పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

జీవీకి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర – వినుకొండ : రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్‌గా నియమితులైన వినుకొండ సీనియర్ శాసన సభ్యులు జీవి ఆంజనేయులుకు ఉమ్మడి గుంటూరు కృష్ణ జిల్లాల పట్టా భద్రుల ఎమ్మెల్సీ వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు పంచుమర్తి భూపతిరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు చావలి శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా సీనియర్ టీడీపీ నాయకులు ఆడప శివప్రసాద్ బాబు, శ్రీనివాసరావు, మండవ పాములపాటి శ్రీనివాసరావు కలిసి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన పదవులు అలంకరించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్‌లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఐటీ సంస్థ సీఈఓను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : ఉద్యోగాల పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్న డెవలప్ ట్రీస్ రీడెఫినింగ్ ఐటీ సంస్థ సీఈఓను తక్షణమే అరెస్టు చేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరులోని సంస్థ కార్యాలయం వద్ద ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఉద్యోగస్తులతో కలిసి శనివారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కరీమ్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రధాన బ్రాంచ్‌గా ఉన్న సంస్థ సీఈఓ అండ్ ఫౌండర్ శ్రావణ్ దగ్గుపాటి ఉద్యోగాల పేరుతో సుమారుగా 650 మంది నుంచి రూ.10 కోట్ల పైబడి వసూలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు అధికారులు స్పందించి ఉద్యోగుల నుంచి అక్రమంగా దోచుకున్న కోట్లాది రూపాయలను తిరిగి మోసపోయిన ఉద్యోగులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉద్యోగస్తులు, ఎన్ఎస్‌యుఐ బృందం తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతకు నిలువుటద్దం రామోజీ

విశాలాంధ్ర–గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో రామోజీ గ్రూపు సంస్థలను పటిష్టపరచి ప్రత్యక్షంగా.. పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి కల్పించి నిబద్ధతకు, నిజాయితీకి నిలువుటద్దంగా కృషి చేసిన మహనీయులు చెరుకూరు రామోజీరావు అని జన చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ్ రెడ్డి కొనియాడారు. రామోజీరావు 88వ జయంతి సందర్భంగా రామన్నపేటలో ఉన్న కార్యాలయంలో రామోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. 1991–2001 మధ్య అక్షరాస్యత 17 శాతం పెరగడంలో, సంపూర్ణ మద్య నిషేధం అమలై 16 నెలల పాటు కొనసాగడంలో రామోజీ కృషి అమోఘమన్నారు. తెలుగు ప్రజలకు ఆపదలు వచ్చిన పలు సంద ర్భాలలో ధాతృత్వాన్ని ప్రదర్శించి 100 కోట్లకు పైగా విరాళాలు అందించిన మానవతావాది అని ప్రశంసించారు.

పేదలకు నివేశన స్థలాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర–పెదకాకాని : కొప్పురావూరులో సీపీఐ ఆధ్వర్యంలో శనివారం నివేశన స్థలాల కోసం అర్జీలు వ్రాశారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా నియోజకవర్గంలోని గ్రామాలలో లబ్ధిదారులకు అర్జీలు రాయడం జరుగుతుందన్నారు. ఇళ్ల స్థలాల లబ్ధిదారుల్లో 90 శాతం దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారన్నారు. గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి ఒక సెంటు స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చారన్నారు. చాలా చోట్ల ఇళ్ల స్థలాల లే అవుట్లు అసంపూర్తిగా ఉన్నాయని, కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఇళ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇసుక, ఇటుక, ఇనుము, కంకరలతో పాటు గృహోపకరణాల ధరలు పెరిగిన కారణంగా ఇంటి నిర్మాణం భారంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు నివేశన స్థలాలతో పాటు గృహ నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామన్నారు. కనుక పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలను కేటాయించి గృహం నిర్మించుకునే వారికి రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం లబ్ధిదారులు వారి వారి గ్రామాలలోని సచివాలయాల్లో ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటలకు అర్జీలు సమర్పించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, సీపీఐ పెదకాకాని కార్యదర్శి పాటిబండ్ల దేవిడ్‌రాజు, రామిశెట్టి శ్రీనివాసరావు, సిపెచ్ విజయలక్ష్మి, ఆలా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర–చిలకలూరిపేట : సీపీఐ నిరంతరం సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అండగా ఉంటుందని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సహాయ కార్యదర్శి బొంతా ధన్‌రాజ్ చెప్పారు. శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన స్థానిక సచివాలయాల్లో ఇళ్ల స్థలాల అర్జీలు అధికారులకు ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టామని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పేదలకు ఒక సెంటు స్థలం కూడా ఇవ్వకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు లేకుండా మోసం చేశారని, మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాల్లోని పేద లకు రెండు సెంట్లు, గ్రామా ల్లోని పేదలకు మూడు సెంట్లు, ఇంటికి స్థలం కేటాయించి ఇల్లు తామే స్వయంగా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చాలని వారు కోరారు. తాము చేసిన వాగ్దానాన్ని ప్రభుత్వం అమలు జరిపేంతవరకు దశల వారీ ఆందోళనలు నిర్వహించేందుకు సీపీఐ సన్నద్ధం అయిందని అన్నారు. వేలూరు సర్పంచ్ తిరుపతయ్య, ఏఐటీయూసీ కార్యదర్శి దాసరి వరహాలు, కమిటీ సభ్యులు అశోక్ సురభి రాజు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా ఇన్‌చార్జి షేక్ సుభాని, నాయకులు చౌటుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

త్వరలో గ్రామ స్థాయి కమిటీలు: అంబటి

విశాలాంధ్ర–గుంటూరు వైద్యం : పార్టీ బలోపేతం కోసం గుంటూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి కమిటీలు అతి త్వరలో పూర్తి చేస్తామని మాజీమంత్రి, గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు అంబటి రాంబాబు అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని జిల్లా పార్టీ కార్యాలయం నందు అంబటి రాంబాబు అధ్యక్షతన పొన్నూరు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు విస్తృత స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ కూటం ప్రభుత్వం రోజురోజుకు దిగజారుడు రాజకీయాలు చేస్తుందని విమర్శిం చారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాలనపై దృష్టి పెట్టకుండా కేవలం వైసీపీ నాయకులు, కార్యకర్తలను వేధిస్తూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. గడిచిన నాలుగు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. పార్టీకి కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులే ముఖ్యమని, కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా తను ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ నిమ్మల రాజ నారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక జ్ఞానం మానవ సంబంధాలకు దోహదపడాలి

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : శాస్త్ర సాంకేతిక జ్ఞానం మానవ సంబంధాలకు దోహదపడాలని కేరళ ముఖ్యమంత్రి సలహాదారులు ఎంఎస్ దత్తన్ అన్నారు. చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్లబ్ కార్యదర్శి జి.శాంతమూర్తి, సభ్యులు పృధ్వీరాజ్, జయప్రకాశ్‌లు శనివారం ఎంఎస్ దత్తన్‌ను కేరళలో కలిసి మెమోంటో అందజేశారు. అంతరిక్షంపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు గత 15 సంవత్సరాలుగా చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా చేస్తున్న కృషిని ఈ సందర్భంగా దత్తన్ ప్రశంసించారు.

సజ్జల, శ్రీరెడ్డిలపై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర–నరసరావుపేట : వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులు సజ్జల భార్గవ్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, రేవంత్ రెడ్డితో పాటు శ్రీరెడ్డిలపై కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై సోషల్ మీడియాలో జుగుప్సాకరమైన పోస్టులను పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు అలెగ్జాండర్ సుధాకర్ తెలిపారు. మా పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డిపై అసభ్యకర పోస్టులు పెట్టి, వర్గ విభేదాలు సృష్టించేందుకు వైఎస్సార్ సోషల్ మీడియా ప్రయత్నించిందని అన్నారు. పోలీసులు తక్షణం చర్యలు చేపట్టకపోతే కోర్టులో ప్రైవేట్ కేసు దాఖలు చేస్తానన్నారు.

పేటలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర–నరసరావుపేట : పట్టణంలోని భావన జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అనూష(17) కళాశాల నాలుగో అంతస్తు నుండి శనివారం కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది ఆత్మహత్యకు పాల్పడింది. కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ శ్రీనివాసరావు కథనం ప్రకారం మృతురాల అనూష స్నేహితుల మధ్య పెన్ను విషయంలో జరిగిన చిన్న గొడవతో ఆమె మనస్తాపానికి గురై నాలుగవ అంతస్తు నుండి కిందకు దూకి ఆత్మహత్య కు పాల్పడిందని తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. కాగా తమ కుమార్తె మృతికి కళాశాల యాజమాన్యమే కారణం అంటూ మృతురాలు అనూష తల్లిదండ్రులు, బంధువులు కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి క్రికెట్, కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర–దాచేపల్లి : కృష్ణా నదీ తీరానున్న భట్రుపాలెంలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణం మహోత్సవంతో పాటు తిరునాళ్ళ సందర్భంగా నిర్వ హించిన రాష్ట్ర స్థాయి క్రికెట్, కబడ్డీ పోటీలు ముగి శాయి. క్రికెట్ విభాగంలో దాచేపల్లి రెడ్విన్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. భట్రుపాలెం జట్టుకు ద్వితీయ, చతుర్ధ, భంగ్యా నాయక్ జట్టుకు తృతీయ స్థానం లభించింది. కబడ్డీ విభాగంలో గుంటూరుకు ప్రథమం, భట్రుపాలెం ద్వితీయ, దాచేపల్లి ఎంఎల్టీ తృతీయ, కరాలపాడుకు నాలుగో బహుమతి లభించింది. విజేతలుగా నిలిచిన వీరందరికీ పలువురు నగదు బహుమతులు అందజేశారు. వారిలో క్రికెట్ జట్లకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రూ.25 వేలు, తోట వెంకటేశ్వర్లు రూ.20 వేలు, కేళావతు సుధాకర్ నాయక్ రూ.10 వేలు, పగడాల భాస్కరరావు రూ.5 వేలు ఇచ్చారు. కబడ్డీ జట్లకు జంగా కోటయ్య రూ.20 వేలు, కటకం అంకారావు రూ.15 వేలు, అంబటి శ్రీనివాసరావు, గణితి నాగేశ్వరరావు కలిసి రూ.10 వేలు, బొమ్మిరెడ్డి నారాయణ రూ.5 వేలు ఇచ్చారు. క్రీడాకారులకు నాయబ్ అబ్దుల్లా, భల్ సింగ్ నాయక్ టీ షర్టులు పంపిణీ చేశారు. బాలాజీ నాయక్, రంగా నాయక్, అనిల్ కలిసి షీల్డ్‌లు అందజేశారు.

డైరెక్టర్ కుమార్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర–మాచర్ల : రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సాతులూరి కుమార్‌ను మాచర్ల మండలం రూరల్ ఎస్సీ సెల్ నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు కలివెల మరియదాసు, కాలె లూర్దు, జయరాజ్, ముత్తయ్య, పుల్లారావు మాట్లాడుతూ సాతులూరి కుమార్ నిబద్ధత కలిగిన వ్యక్తి అని, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశాడన్నారు. కుమార్‌కు రాష్ట్రస్థాయి పదవి రావడం సంతోషకరమన్నారు. సాతులూరి కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అధిష్టానం అప్పజెప్పిన బాధ్యతను నమ్మకంగా నిర్వర్తిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కుమార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కుమార్ బాబు, విజయ్, నాగరాజు, పరిమళ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం: ఎస్పీ

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబసభ్యులకు చేయూత పథకం, విడో ఫండ్, ఫ్లాగ్ ఫండ్ చెక్కులను శనివారం ఎస్పీ అందజేశారు. గత నెలలో అనారోగ్య కారణాల వలన మరణించిన తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ కె.అరుణాచలం, జిల్లా పోలీస్ యూనిట్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఏఆర్ఎస్ఐ కె.మాణిక్యరావు కుటుంబాలకు పోలీస్ అసోసియేషన్ వారు చేయూత పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.1,00,000 చొప్పున రూ.2 లక్షలు, పోలీస్ కార్యాలయం తరుపున ఫ్లాగ్ ఫండ్ కింద రూ.25 వేలు, విడో ఫండ్ కింద రూ.50 వేలు, చొప్పున మొత్తం రూ.1.50 లక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటి వెంకటేశ్వరరావు, జిల్లా పోలీస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ లక్ష్మయ్య, ట్రెజరర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త : కమిషనర్

విశాలాంధ్ర-కంచికచర్ల : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగాఉండాలని, బ్యాంకు మేనేజర్లు సిబ్బంది సైతం ప్రజలకు,అవగాహన కల్పించేలా కృషి చేయాలని విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు సూచించారు. కంచికచర్ల మిక్ ఇంజ నీరింగ్ కళాశాలలో నందిగామ పోలీస్ సబ్-డివిజన్ లో వున్న బ్యాంక్ మేనేజర్లు,అసిస్టెంట్ మేనేజర్ల కు శనివారం విజయవాడ సిపి జూమ్ మీటింగ్లో పాల్గొని సైబర్ నేరాలు పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. సుమారు 80 మంది బ్యాంక్ మేనేజర్లు సిబ్బందితో సిపి రాజశేఖర్ బాబు జూమ్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ స్కామర్లు అన్ని వయసుల వారిని లక్ష్యంగా చేసు కుంటారని,అయితే మధ్య వయస్కు లు,వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సిపి స్కామర్లు ఉపయోగించే 10 సాధారణ ట్రిక్కులు, వాటి పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన విషయాలను సోదాహరణంగా వివరించారు. స్కామర్లు వినియోగదారులకు ఫోన్ చేసి తమ మొబైల్ నంబర్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు లింక్ చేయబడిందని పేర్కొంటూ మాయ మాటలు చెప్తారని,ట్రాయ్అటువంటి సేవలు నిలిపివేయదని తెలిపారు. అదేవిధంగా కస్టమ్స్ వద్ద నిషిద్ధ వస్తువులతో కూడిన పార్శిల్‌ను అడ్డగించబడిందని,చెల్లింపును డిమాండ్ చేస్తారని,నకిలీ పోలీసు అధికారులు విచారణ పేరిట బెది రిస్తారని,కుటుంబ సభ్యుడు అరెస్టయ్యాడని చెబుతూ స్కామర్లు చెల్లింపును డిమాండ్ చేస్తారని పేర్కొన్నారు. స్టాక్ పెట్టుబడులపై అధిక రాబడిని ఇస్తాయని నమ్మ పలుకుతారని,స్కామర్లు సాధారణ పనుల కోసం అధిక మొత్తాలను అందించి,ఆపై పెట్టుబడులు అడుగు తారని,తమ పేరు మీద క్రెడిట్ కార్డ్ జారీ చేయబడిందని పెద్ద లావాదేవీ లను డిమాండ్ చేస్తారన్నారు. ఈ కేవైసీ గడువు ముగిసిందని, స్కామర్ లు లింక్‌ల ద్వారా కేవైసీ అప్‌డేట్‌లను అడుగుతారని పన్ను అధికారులుగా వ్యవహరిస్తారని, ఇటువంటి వాటి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఇటు వంటి పరిస్థితులు ఎదురైనప్పుడు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ (1800-11-4000) లోగాని, సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, స్థానిక పోలీస్ స్టేషన్లో గాని ఫిర్యాదు చేయాలన్నారు. బ్యాంక్ అధికారులు సిబ్బంది ఈ విషయాలు పట్ల జాగ్రత్తగా ఉంటూ ఖాతాదారులను అప్రమత్తం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీపీ రూరల్, విజయవాడ, ఎసిపి నందిగామ, సీఐ లు చవాన్, నాయుడు, వెంకటే శ్వర రావు ట్రాఫిక్ సీఐ సతీష్,కంచికచర్ల, వీరుల పాడు, చందర్లపాడు, పెనుగంచి ప్రోలు,చిలకల్లు, వత్సవాయి ఎస్ ఐ లు పాల్గొన్నారు.

ఏపీ-తెలంగాణ విమాన చార్జీలను 45% పెంచిన ఎయిర్ ఇండియా

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తమ శీతాకాల షెడ్యూల్‌లోభాగంగా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుండి తమ విమానకార్యకలాపాలను గణనీయంగా పెంచుతున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నగరాల నుండి తమ సేవలను ఈ ఎయిర్‌లైన్ విస్తరించిందన్నారు. గత శీతాకాలంలో వారానికి 173 వీక్లీ విమానాల నుండి ఈ సీజన్‌లో విమానాల సంఖ్యను 250కిపెంచి, తద్వారా గణనీయంగా 45 శాతం వృద్ధిని ఇది నమోదు చేసిందన్నారు. ఈ విస్తరణలో భాగంగా హైదరా బాద్‌ను గ్వాలియర్‌తో విశాఖపట్నంను విజయవాడతో కలిపే కొత్త ప్రత్యక్షమార్గాలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నుండి బెంగళూరు మరియు కొచ్చికివెళ్లే మార్గాల్లో ఫ్రీక్వెన్సీలు పెరిగాయని తెలియజేశారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ డాక్టర్ అంకుర్ గార్గ్ మాట్లాడుతూ, "ఈ నగరాల నుండి మా కార్యకలాపాలనుపెంచడం ద్వారా, మేము ఈప్రాంతం పై మా నిబద్ధతను పునరు ద్ఘాటిస్తున్నామన్నారు. మరింత ప్రభావవంతంగా భారతదేశం మధ్యప్రాచ్యంతో అనుసంధాని స్తున్నామన్నారు. దాదాపు 200 వీక్లీ విమానాలతో హైదరాబాద్ మా నెట్‌వర్క్‌లోమూడవ అతిపెద్ద స్టేషన్‌గా నిలుస్తోంద న్నారు. హైదరాబాద్ నుండి 17 దేశీయ గమ్యస్థానాలకు సౌదీ అరేబి యాలోని మూడు ప్రధాన విమానాశ్రయాలకు మా ప్రత్యక్ష విమానాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ లలో కొత్త అవకాశాలను తెరిచాయ న్నారు. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడలను కనెక్ట్ చేస్తుంది ఎయిర్‌లైన్ 21 దేశీయ గమ్యస్థానాలకు వన్-స్టాప్ కనెక్టివిటీని అందిస్తుంద న్నారు. అలాగే దమ్మామ్, జెడ్డా రియాద్‌తో సహా మూడు అంతర్జా తీయ గమ్య స్థానాలకు సైతం వన్-స్టాప్కనెక్టివిటీని అందిస్తుందన్నారు.

అయ్యప్ప నామస్మరణతో సందడిగా శివాలయం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామ లింగేశ్వర స్వామి దేవాలయం శని వారం అయ్యప్పలతోసందడిగా మారింది. కూచిపూడి, పెదపూడి గ్రామానికి చెందిన మాల ధారణ ధరించిన13 మంది అయ్యప్పశబరిమలై కుతరలి వెళ్లేందుకు దేవాలయంలో ఇరుముడులు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప, అంటూ హరిహర సుతుని నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది. వీరికి ఇరుముడులు కార్యక్రమాన్ని గురు స్వామి, పమిడి ముక్కల మండలం నారాయణ పురం చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయం పూజారి గూడూరు చిన్నిప్రసాద్ నిర్వహించారు సందర్భంగా అయ్యప్పల కుటుంబ సభ్యులతో దేవాలయం కిటకిటలాడింది.

టెన్త్ విద్యార్థులను ఆదుకోండి



విశాలాంధ్ర-అవనిగడ్డ : కోడూరు మండలంలోని కోడూరు, స్వతం త్రపురం, లింగారెడ్డిపాలెం - జిల్లా పరిషత్ హై స్కూల్స్ నందు ఈ విద్యా సంవత్సరం సుమారు రెండు వందల మందికి పైగా టెన్త్ క్లాస్ విద్యార్థులు మొట్టమొదటిసారిగా సీబీఎస్ఈ సిలబస్‌తో పరీక్షలతో హాజరు కానున్నారు. కానీ కోడూరు హైస్కూల్లో సోషల్, స్వతంత్రపురం హై స్కూల్లో బయా లజీ, లింగారెడ్డిపాలెం హైస్కూల్లో మ్యాథ్స్, బయాలజీ టీచర్ పోస్టులు భర్తీ కాకుండా నేటికి కాళీ ఉన్నాయి. నూతన విద్యా విధానం సెంట్రల్ సిలబస్‌తో విద్యార్థులు మొదటిగా పరీక్షలకు హాజరు కాను న్నందున పైన తెలిపిన టీచర్లు లేకపోవటం వలన ఆ స్కూల్స్‌లోని విదార్థుల బవిత వ్యం గందరగోళంగా ఉంది. ప్రతి వ్యక్తి జీవితంలో ఎంత ఉన్నత విద్యా భ్యాసం చేసి, ఎన్ని పీజీలు చేసినా టెన్త్ క్లాసులో స్కోరుకు ముఖ్య ప్రామాణికం ఉంటుందని విషయం అందరికి తెలిసిన విషయమే. తక్కువ విద్యార్థులు ఉన్నచోట ఆ సబ్జెక్టులకు సంబంధించి పనిచేస్తున్న టీచర్లను డిప్యుటేషన్ పై పంపి కొరత ఉన్నచోట టీచింగ్ చెప్పించ వలసిన అవసరం ఉంది. గతంలో ఇలాంటి సమస్య ఎదురైన విద్యా శాఖ అధికారులు చెప్పిన వెంటనే గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి సమస్యను అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు వెంటనే పరిష్కరించటం జరిగింది.

చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి సన్మానించిన అడపా

విశాలాంధ్ర-అవనిగడ్డ : టీడీపీ పార్టీ అధికార ప్రతినిధి తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో శనివారం అవనిగడ్డ మాజీ ఉప సర్పంచ్ అడపా శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

చినముత్తేవి శివాలయంలో లక్షపత్రి బిల్వార్చన

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం చిముత్తేవి గ్రామంలో శ్రీ అన్న పూర్ణాదేవి సమేత సోమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా శనివారం(బహుళ పాడ్యమి) లక్ష బిల్వా ర్చన కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, రవి ప్రకాష్, సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం పరిపాలన అధికారి జొన్నల గడ్డ హనుమకుమార్, విశ్రాంత వీఆర్ఓ రాయపాటి అయ్యప్ప రాజుల పర్యవేక్షణలో మచిలీపట్నం నుంచి విచ్చేసిన వేద పండితుల మంత్రో చ్ఛరణల నడుమఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. విఘ్నేశ్వర పూజ, గోపూజానంతరం అభిషేకం, బిల్వార్చన నిర్వహించే భక్తులు వేదమంత్రాలు నడుమ గ్రామోత్సవం నిర్వహించి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని చేసుకున్నారు. అలాగే అర్చకులు అన్నపూర్ణా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉపవాసదీక్షతోలక్ష పత్రి బిల్వార్చన నక్షత్ర దర్శనం అనంతరం దీక్ష విరమించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-చల్లపల్లి : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల నిర్మూలన అంశం పై వక్రత పోటీలు నిర్వహించారు. తొలుత ఉద్యమ కారుల చిత్ర పటా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథా లయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రంథాలయ పాఠకులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు. శాఖ గ్రంథాలయ అధికారి కె గణేష్ కుమార్ పర్యవేక్షించారు.

మలబార్ లోఆర్టిస్ట్రీ-బ్రాండెడ్ జ్యువెలరీ షో

విశాలాంధ్ర విజయ వాడ లబ్బీపేట: మల బార్ గోల్డ్ & డైమండ్స్ విజయవాడ షోరూంలో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువె లరీ షోని వినియోగ దారులు, శ్రేయోభి లాషులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ హరిత చౌదరి ప్రారంభించారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విజయవాడలో 16 నవంబర్ నుండి 24 నవంబర్, 2024 వరకు నిర్వహించబడు తుందన్నారు. ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరిం చిన వజ్రా భరణాలు, వివాహం, పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు," జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మన సులు దోచుకుం టాయన్నారు. "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభర ణాలు సమకూర్చారన్నారు. ఈ " ఆర్టిస్ట్రీ షో" సందర్భంగా ప్రతి కొను గోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందాల న్నారు. బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు, రత్నాభరణాలు, అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు, వజ్రాభరణాల వజ్రాల విలువపై 25 శాతం తగ్గింపు పొందండన్నారు. కార్యక్రమంలో జి ప్రియ, సౌమ్య, నీలవేణి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-చల్లపల్లి : లయన్స్ క్లబ్ చల్లపల్లి వి ఆర్ కె నగర్ వారి ఆధ్వ ర్యంలో లయన్ నర్రా రమాదేవి సాయిబాబు మల్టీ పర్పస్ సర్వీస్ సెంటర్ ఉచిత కంటి శుక్లముల పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ వెంకట రావు గారు 45 మంది పేషెంట్స్ కు పరీక్షలు నిర్వహించగా 13 మంది ఐ వో ఎల్ ఆపరేషన్ కు ఎంపిక కావడం తో ఆపరేషన్ కొరకు గుడూరులోని సాయి నేత్ర వైద్యాలయమునకు రిఫర్ చేసారు. తగిరిశ సాంబ శివరావు కుటుంబ సభ్యులు మండవ మనోజ్ చౌదరి, భానుజ సాయి, చిరంజీవి లక్షిక చౌదరి, దొప్పలపూడి హవిష్ చౌదరి, ఆర్థిక సహాయం అందించారు. ఈ క్యాంపు పర్యవేక్షణ జిల్లా అడిషనల్ కార్యదర్శి లయన్ నర్రా సాయిబాబు, అధ్యక్షులు లయన్ రాయపాటి రాధాకృష్ణ, కార్యదర్శి లయన్ కస్తూరి వెంకట వరప్రసాద్, లయన్ ఉప్పల సాంబశివరావు జిల్లా కాబినెట్ సభ్యుడు లయన్ తగిరిశ సాంబశివరావు పర్యవేక్షించారు.

ఘనంగా కళాంజలి వార్షికోత్సవ ం

విశాలాంధ్ర-పెడన : స్థానిక మఠం వీధి పెడన నందు గల కళాంజలి హై స్కూల్ నందు యాన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పెడన ఎస్సై 2 రాజేంద్రప్రసాద్ గవర్నమెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ .బి .వెంకటేష్ మరియు సివిల్ ఇంజనీర్ సుబ్బారావు గారు ఇచ్చేశారు. ఈ వేడుకలలో బాలల దినోత్సవం వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. అలాగే 2024 మార్చి ఎస్ .ఎస్ .సి లో 592 మార్కులు సాధించి మండల ఫస్ట్ గా నిలిచిన జోయా ముస్కాన్ కు మరియు 588 మార్కులు సాధించిన ఆయేషా గుల్ఫామ్‌కు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఎస్ఐ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆటలు ఆడించడం,మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచిన యాజమాన్యాన్ని అభినందించారు.అలాగే వివిధ ఆటల పోటీలలో బహు మతులు సాధించిన విద్యార్థులను అభినందించారు డాక్టర్ బి.వెంకటేష్ మాట్లా డుతూ కళాంజలిలో విద్యా ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయని కొనియాడారు. జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. చిన్నారులు ఫాన్సీ డ్రస్సులతో రాగా, రైమ్స్ కు ప్రైమరీ విద్యార్థులు డాన్స్ చేశారు. హై స్కూల్ బాలురు చేసినా కరాటే విన్యాసాలు అందర్నీ ఆశ్చర్య పరిచాయి. హై స్కూల్ విద్యార్థులను చేసిన అనేక నృత్య ప్రదర్శ నలు అందర్నీ అలరించాయి. కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యా యులకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ కె.దిలీప్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్‌కి కేబీఎన్ విద్యార్థి

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్) : ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి రోలర్‌స్కేటింగ్‌లో కేబిఎన్ కళాశాల విద్యార్థి సిహెచ్ రత్నరాజ్ 500 మీటర్ల స్కేటింగ్ పోటీలో గోల్డ్ మెడల్, మూడువేల మీటర్లు స్కేటింగ్ పోటీలో మరొక గోల్డ్ మెడల్ సాధించిన్నట్లు ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణ రావు తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 26 నుంచి బెల్గాం కర్ణాటక లో జరగబోయే జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ కి ఆంధ్రప్రదేశ్ తరఫున ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అని తెలియ చేశారు. విద్యార్థి రత్నరాజ్‌ను అభినందించారు. విద్యార్థినితో పాటు అతన్ని ప్రోత్సహించిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి హేమచంద్రరావుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ పి ఎల్ రమేష్, డాక్టర్ ఎంకటేశ్వరరావు, డాక్టర్ కే రామకృష్ణ,అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

ఛాంపియన్స్ ఏషియన్ వరల్డ్ రికార్డ్స్‌ను బద్దలు కొట్టిన ఐకాన్ పబ్లిక్ స్కూల్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఐకాన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో నవంబర్ 16 వ తేదీన సాయంత్రం మూడు గంటల నుండి 400 ల మంది విద్యార్థులు 28 రాష్ట్రాలకు సంబంధించిన సాంప్రదాయ జానపద నృత్యంను ఛాంపియన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ , ఏషియన్ వరల్డ్ రికార్డ్ వారి సమక్షంలో 40 సెకండ్లలో ఐకాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు భారతదేశ పటం ఆకారంలో ఏర్పడి రికార్డును బద్దలు కొట్టరు.ఈ మహోన్నత కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సౌత్ సెంట్రల్ రైల్వే లో విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఆనంద్ రావు పాటిల్ ముఖ్య అతిథిగా జాయింట్ సెక్రెటరీ టు గవర్నర్, జె.సూర్య ప్రకాష్ (రాజ్ భవన్, విజయవాడ) పాల్గొన్నారు. ఐకాన్ విద్యాసంస్థల అధినేత కె రాజేంద్ర, డైరెక్టర్ యడ్ల పార్థసారధి పాల్గొన్నారు.

అండర్ 19 ఫెన్సింగ్‌కు రెహాన్ ఎంపిక

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడలో కృష్ణలంక జూనియర్ కళాశాలలో జరిగిన పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 19 ఫెన్సింగ్ జిల్లా స్థాయి ఎంపికలకు హాజరైన గన్నవరం వి. కే. ఆర్. కళాశాల జూనియర్ ఇంటర్ యం.పి.సి ఏ. రెహన్ ఇప్పి విభాగం లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. నంద్యాల రాష్ట్ర స్థాయి పోటీల లో కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నాడు. సీనియర్ వ్యాయామ విద్యా సహాయకులు ధనియాల నాగరాజు వద్ద శిక్షణ పొందాడు.

బాలల హక్కుల వారోత్సవాలు

విశాలాంధ్ర-గన్నవరం : నవజీవన్ బాల భవన్ ఆద్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామం లో శ్రీ లంకా వీరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులకు "యువతా మేలుకో - నడవడిక మార్చుకో" అనే అంశంపై నాటక ప్రదర్శన (స్కిట్)- పోటీలను నిర్వహించారు, ముఖ్య అతిధిగా బాపులపాడు పోలీస్ స్టేషన్ నుండి హెడ్ కానిస్టేబుల్ ఆర్.రఘు మాట్లాడుతూ ముందుగా బాలలందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు అని, ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీనిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరు అని, వీటికి దూరంగా ఉండాలన్నారు. నాటక ప్రదర్శన (స్కిట్)-పోటీలో గెలుపొందిన విద్యార్థులను వారు అభినంది ంచారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక గ్రంథాలయం నందు 52వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం మాతృభాష ప్రాముఖ్యత అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న అయ్యంకి వెంకట రమణయ్య ను స్మరిస్తూ ఆయన గురించి మరియు ఈ ఉద్యమంలో పాల్గొన్న పలువురి గురించి ఎన్. కృష్ణస్వామి ఉపన్యసించారు. అలాగే పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రకృతిలో మార్పులు - దాని పర్యవసానాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరిగాయి. అనంతరం స్వచ్ఛ భారత్ లో పౌరుల పాత్ర అనే అంశంపై సీనియర్ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

సమాజ హితమే భక్తికి పరమార్థం కావాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : సమాజ హితమే భక్తికి పరమార్థం కావాలని, అప్పుడే కనకదుర్గాదేవి అనుగ్రహం లభిస్తుందని ప్రముఖ ప్రవచనకర్త పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికిపాటి నరసింహారావు అన్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రి ఎస్ కే పి వి హిందూ హైస్కూల్ కమిటీ సంయుక్త నిర్వహణలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ప్రవచన కార్యక్రమం శనివారం కేబీఎన్ కళాశాలలో ప్రారంభమైంది. గరికపాటి మాట్లాడుతూ అమ్మవారి సౌందర్యం మాత్రమే శాశ్వతమైందని, మిగిలినదంతా ఎప్పటికైనా రూపుమాసి పోతుందన్నారు. దుర్గా అనే పదాన్ని పలకటం వల్లనే కష్టాలు రూపుమాసి పోతాయన్నారు. ప్రపంచంలోనే ప్రతి అణువులను అమ్మశక్తి దాగి ఉంటుంద ్నారు. శక్తి చైతన్యాన్ని గుర్తించే ఆత్మ చైతన్యాన్ని సాధించడమే అమ్మవారి ఉపాసన రహస్యంగా గుర్తించాలన్నారు. మహాభారత యుద్ధానికి మూలంగా నిలిచిన అర్జునుడికి శక్తినిచ్చిన తల్లి కనకదుర్గాదేవి అని, దుర్గా శక్తివల్లనే పరమేశ్వరుడు కూడా తన కర్తవ్యాన్ని నిర్వహించగలుగుతున్నాడని అన్నారు. జగద్గురు ఆదిశంకరాచార్యులు రచించిన కనకదుర్గానంద లహరి లోని శ్లోకాలను రాగ భావ యుక్తంగా గరికపాటి గానం చేసిన తీరు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.ఎస్.రామా రావు, హిందూ హైస్కూల్ కమిటీ అధ్యక్షుడు టి శేషయ్య, కెబీఎన్ కళాశాల కార్యదర్శి టి శ్రీనివాసు గరికపాటిని ఘనంగా సత్కరించారు.

ఫిట్‌జీ బీబీఈ పరీక్షకు రంగం సిద్ధం

విశాలాంధ్ర-విజయవాడ: విద్యారంగంలో గణనీయమైన పురోగతిలో ఉంటూ, దేశంలోని జేఈఈ, ఇతర పోటీ, స్కాలస్టిక్ పరీక్షల కోసం ప్రముఖ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ అయిన ఫిట్‌జీ తాజాగా 5 నుండి 11వ తరగతి విద్యార్థుల కోసం ఐకానిక్ బిగ్ బ్యాంగ్ ఎడ్జ్ (బీబీఈ) టెస్ట్ 2024ని ప్రకటించింది. బిగ్ బ్యాంగ్ ఎడ్జ్ టెస్ట్ అనేది శాస్త్రీయంగా రూపొందించిన సామర్థ్య పరీక్ష. విద్యార్థుల ఐక్యూ, ఆప్టిట్యూడ్, విశ్లేషణాత్మక నైపుణ్యాల శాస్త్రీయ నిర్ధారణ, ఆవిష్కరణలలో ఒకటి. ఫిట్‌జీ అనేది విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని శాస్త్రీయంగా నిర్ధారించే మొదటి, ఏకైక సంస్థ. బిగ్ బ్యాంగ్ ఎడ్జ్ టెస్ట్ 17 నవంబర్ 2024న ఆఫ్‌లైన్ మోడ్, ఆన్‌లైన్ ప్రొక్టోర్డ్ మోడ్‌లో, 18 నవంబర్ 2024న ఆన్‌లైన్ ప్రొక్టోర్డ్ మోడ్‌లో దేశవ్యాప్తంగా మాత్రమే జరుగుతుంది. ప్రస్తుతం 5,6,7,8,9,10,11 తరగతుల విద్యా ర్థులు పరీక్షకు హాజరు కావడానికి అర్హులు. విద్యార్థులు వెబ్‌సైట్ (ఫిట్‌జీ.కామ్)ని సందర్శించడం ద్వారా లేదా ఆఫ్‌లైన్‌లో ఏదైనా ఫిట్‌జీ కేంద్రాన్ని సందర్శించడం ద్వారా, రిజిస్ట్రేషన్ ఫీజులను నగదు రూపంలో చెల్లించడం ద్వారా ఆన్‌లైన్‌లో పరీక్ష కోసం నమోదు చేసుకోవాలి. ఈ నెల 18వ తేది నమోదు చేసుకోవడానికి చివరి తేదీ.

నగరంలో 25వ ఏప్రిలియా ఆర్ఎస్457ను డెలివరీ చేసిన ఇన్నోవియా మోటర్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : పియాజియో ఇండియా యొక్క ప్రతిష్టాత్మక ద్విచక్ర వాహన బ్రాండ్‌లు వెస్పా, ఏప్రిలియా కోసం అధీకృత రిటైలర్ అయిన ఇన్నోవియా మోటర్స్, బెంజ్ సర్కిల్‌లోని తమ ప్రీమియం షోరూమ్‌లో నగరంలోని 25వ ఏప్రిలియా ఆర్ఎస్457ని వలిశెట్టి వెంకటేష్‌కి డెలివరీ చేసింది. ఈ వాహనాన్ని ఇన్నోవియా మోటర్స్ సీఈవో ఎ. వినోద్ రెడ్డితో కలిసి ఎస్‌బీఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బాబురావు ఆయనకు అందజేశారు. ఏప్రిలియా ఆర్ఎస్457 రేసింగ్ స్ట్రిప్స్, ఒపలెసెంట్ లైట్, ప్రిస్మాటిక్ డార్క్ అనే మూడు విభిన్న రంగులతో వస్తుంది. ఏపీలో రూ. 4.11 లక్షల ఎక్స్ షోరూమ్ ధరను ఇది కలిగివుంది.

వైసీపీ మత్స్యకార భరోసాకు ఎన్టీఆర్ పేరు పెట్టాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : వైఎస్ఆర్ మత్స్యకార భరోసా పేరును ఎన్టీఆర్ మత్స్యకార భరుసాగా మార్చాలని టీడీపీ నేత ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన అవనిగడ్డలో విలేఖర్ల మాట్లాడుతూ మత్స్యకార భరోసా పథకానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసి నవంబర్ 21ప్రపంచ మత్స్యకార దినోత్సవం నాడు వారి బ్యాంకు ఖాతాలకు జమ అయ్యేటట్లుగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోజు మత్స్యకారులు వేటకు వెళ్లకుండా గ్రామాలలో పండుగ జరుపు కుంటారన్నారు. భరుసా డబ్బులు వారి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగ పడతాయని చెప్పారు. వైఎస్ఆర్ మత్స్యకార భరోసాకు అంకురార్పణ జరిగింది. సంక్షేమ పథకాలు అమలు జరిపింది ఒక్క టీడీపీ ప్రభుత్వంలోనే అని తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరా లను అధిరోహించాలని ఎంఈఓ 2 అన్నారు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు అయిన శనివారం గ్రంధాల అధికారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిచ్చయ్య పాల్గొని మాట్లాడారు. ముందుగా గ్రంథాలయాల ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథ్ పాతూరి నాగ భూషణం అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. 4,5,6,7 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనం చిత్రలేఖనం పోటీలు నిర్వహించి డిగ్రీ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

చినకళ్ళేపల్లిలో మినీ గోకులాల శంకుస్థాపన

విశాలాంధ్ర-ఘంటసాల: కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మినీ గోకులాలు శంకుస్థాపన కార్యక్రమం తొలుత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎస్సీ కాలనీలోని జుజ్జువరపు నాగరాణి 2.3 లక్షల గోకులం షెడ్డు ఎన్ మోహన్ రావు 1.2 లక్షలు గోకులం షెడ్లు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు మాట్లాడుతూ దళితువాడలో ఉన్న పాడి రైతులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ గోకులాలను నిర్మించుకోవడానికి పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తున్నారని పాడి పశువులు ఉన్న వాటిని సంరక్షించుకోవడానికి సరైన సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారు ఎస్సీ పాడి రైతులను ఈ గోకులాల ద్వారా ఆదుకుంటున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎస్సీ వర్గాల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఘంటసాల మండల క్లస్టర్ ఇంచార్జ్ గుత్తికొండ వరప్రసాద్ టీడీపీ పార్టీ అధ్యక్షులు గుత్తికొండ వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లంపాటి సుధాకర్ రావు కనగాల బెనర్జీ అంగత సూర్యనారాయణ వెలివెల సురేష్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు సత్కారం

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వ రరావును ఏపియుడబ్ల్యూజె యూనియన్ గుడివాడ ప్రెస్‌క్లబ్ పాత్రికేయులు ఘనంగా సత్కరించారు. శనివారం స్థానిక ముదినేపల్లి రోడ్డులోని ది కృష్ణవేణి అయిల్ మిల్లులో ఏపియు డబ్ల్యూయుజే అనుబంధం గుడివాడ ప్రెస్‌క్లబ్ అధ్వర్యంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావును దుశాల్వ, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. గుడివాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షా, కార్యదర్శులు గూడపాటి రాజు, మహ్మమద్ జెబివుల్లా, జిల్లా నాయకులు చాట్రగడ్డ విజయ్‌ప్రసాద్, పాత శ్యామ్, గూడపాటి గోపాలకృష్ణ, ఎంఎం ముఖర్జీ, కనపర్తి సురేష్‌బాబు, దండబత్తిన జోషఫ్ తంబి, మాగంటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ప్రాధాన్యత : కనపర్తి

విశాలాంధ్ర-అవనిగడ్డ : జెండా మోసే కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చే పార్టీ టీడీపీ అని నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని రెండో వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యకర్తలతో కలిసి భాగస్వాములు అయ్యారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు, సానుభూతి పరులు ప్రతి ఒక్కరూ టీడీపీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, దుర్గమ్మ దేవస్థానం డైరెక్టర్ విశ్వనాథపల్లి పాప, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తున్నారు.